teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 107 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 11 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రంలో పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్త కార్డులు

### త్వరలోనే దీనికి విధివిధానాలను ఖరారు చేయనున్న సర్కార్



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్త కార్డులు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. త్వరలోనే దీనికి సంబంధించిన విధివిధానాలను ఖరారు చేయనున్నారు. వివరాల ప్రకారం తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల జారీపై శనివారం కేబినెట్ సబ్ సమిటీ

మిగతా 2 లో



## టెన్త్ మెమోను కాల్చేసిన పాఠశాల యాజమాన్యం..?

### విద్యా వ్యవస్థకే మాయని మచ్చ..!

"హన్మకొండ జిల్లాలోని ఓ ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం అందులో టీచర్ గా పనిచేసిన వ్యక్తి పదవ తరగతి ఒరిజినల్ మెమో కనిపించకుండా చేయడం అట్టి టీచర్ ను తీవ్ర మానసిక భయాందోళనకు గురిచేస్తున్నది. పాఠశాల పరిధి పోలీస్ స్టేషన్ లో సదరు బాధితుడు నా ఒరిజినల్ మెమో ఇవ్వడం లేదని.. ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియలో అది అత్యవసరం అని.. మెమోని కాల్చి వేసినట్టుగా అనుమానం ఉ ందని న్యాయం చేయమని కోరుతూ జులై 23న పిర్యాదు చేయగా నేటికీ 19 రోజులు అవుతున్నా.. పాఠశాలకు ప్రయాణం పావు గంటే పట్టేదిగా (పోలీస్ స్టేషన్ కి సమీపంలో) ఉన్న పిర్యాదుకు సరైన సమాధానం లేదు.. కాగా పిర్యాదు గత నెల 23న చేయగా అట్టి పిర్యాదు గత నెల 29న క్లోజ్ చేసినట్టుగా బాధితుని మొబైల్ కి మెసేజ్ రావడం, విచారణ వివరణ తెలుపకపోవడం, మెమో జాడ తెలవకపోవడం, పాఠశాల యాజమాన్యం స్పందించకపోవడం ఎన్నో అనుమానాలకు దారి తీస్తున్నాయి. సాధారణ మనిషికి న్యాయం జరగదా అనే ప్రశ్నలు తలెట్టుతున్నాయి."

- పోలీస్ స్టేషన్లో పిర్యాదు.. రోజులు గడుస్తున్నా ఫలితం సూన్యం
- పాఠశాలలో టీచర్ గా పనిచేసిన వ్యక్తికి "యాజమాన్యం" అన్యాయం
- పాఠశాల నిర్వాహకుడు ఓ ప్రభుత్వ ఉద్యోగి..! కలెక్టర్ కు పిర్యాదు
- హన్మకొండ కలెక్టర్, డిఈఓ లు చర్యలు తీసుకోవాలని డిమాండ్
- తీన్మార్ నిఘా టీమ్ రహస్య విచారణ.. దాని వివరణ..!!



హన్మకొండ, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా పరిధి ఊరుగొండ సమీపంలోని కేఎస్ఆర్ ఇంటర్నేషనల్ ప్రయివేట్ పాఠశాలలో ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన బుద్దె జయకృష్ణ 2023 – 24 విద్యా సంవత్సరంలో తెలుగు టీచర్ గా పనిచేయడం జరిగింది. ఉద్యోగంలో జాయిన్ కావుటకు ముందు స్కూలు యాజమాన్యం.. నిర్వాహకులు

మిగతా 2 లో

## ఉద్యోగుల్లో పెరుగుతున్న అవినీతి



### ఉద్యోగం నుండి తొలగించాలని ప్రజలు,ప్రజా సంఘాల డిమాండ్

### ఆన్లైన్లో దరఖాస్తుల, సేవల పద్దతితో అవినీతికి చెక్ పెట్టొచ్చు

ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి అనేది ప్రజల విశ్వాసం మరియు సేవల సామర్థ్యాన్ని ప్రభావితం చేసే ముఖ్యమైన సమస్య. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అవినీతిని పరిష్కరించడానికి మరియు తగ్గించడానికి పారదర్శకత చర్యలు మరియు ప్రజా ఫిర్యాదుల వ్యవస్థల అమలుతో సహా అనేక ప్రయత్నాలు జరిగాయి. ఐనప్పటికి గత కొద్ది కాలంలోనే అవినీతి నిరోధక శాఖ అధికారులు నిబద్దతతో అవినీతి నిర్ములనలో భాగంగా పాటు పడుతున్న క్రమంలో పలు రకాల ప్రభుత్వ కార్యాలయాలోని ఉద్యోగులను, అధికారులను లంచాలు తీసుకుంటుండగా పట్టుకోవడం ఇక్కడి ప్రజల్లో ఆందోళనకు దారి తీస్తున్నది.

హన్మకొండ, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): కంచే చేను మేసిన చందంగా ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతమవుతుంది. ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి క్షేత్రస్థాయిలో ఉద్యోగులను ప్రజలకు నిజాయితీతో కూడిన సేవలను అందిద్దామని చేసిన ప్రయత్నాలు ఫలించిన దాఖలాలు కనిపించకపోవడంతో ప్రజలు ఎన్నో రకాలైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రజలకు న్యాయంగా అందవలసిన సేవలను తీసుకునే క్రమంలో ఉద్యోగులు లంచాలు అడగడం పట్ల ప్రజలు సిగ్గుతో తలవంచుకునే పరిస్థితిలు నెలకొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ కార్యాలయానికి వెళ్లిన అవినీతి పెనుభూతమై ప్రజల రక్త మాంసాలను జుర్రుకుని పీల్చి పిప్పి చేసే వ్యవస్థను చూసి ప్రజలు

మిగతా 2 లో



సబ్ రిజిస్ట్రార్ - పరకాల (హన్మకొండ జిల్లా)



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇన్స్పెక్టర్



తహసీల్దార్ - కమలాపూర్ (హన్మకొండ జిల్లా)



## పలు కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర కేబినెట్

### రైల్వే ప్రాజెక్ట్స్, ఉపాధి, చమురు అంశాలపై ఆమోదం

కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కనెక్టివిటీ, మొబిలిటీని మెరుగుపరచడానికి, ఏడు రాష్ట్రాల్లోని 14 జిల్లాల్లో ఉపాధిని సృష్టించడానికి, చమురు దిగుమతులు కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించడానికి FY31 వరకు ఎనిమిది కొత్త రైల్వే ప్రాజెక్టుల కోసం 24,657 కోట్ల రూపాయలను కేంద్ర కేబినెట్ కమిటీ ఆమోదించింది.

న్యూ ఢిల్లీ, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): అలాగే 20 మిలియన్ల గ్రామీణ గృహాలను నిర్మించేందుకు క్యాబినెట్ రూ. 3.06 ట్రిలియన్లను మంజూరు చేసింది. ఈ ఎనిమిది రైల్వే ప్రాజెక్టులు అనుసంధానం లేని ప్రాంతాలను అనుసంధానం చేయడం. రవాణా నెట్‌వర్క్‌లను మెరుగుపరచడం

మిగతా 2 లో



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల మధ్యనే పోటీ

కేటీఆర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి జైల్లో వేస్తారన్న నమ్మకం ఉంది : కేంద్ర మంత్రి బండి

స్వల్పకాలంలోనే కాంగ్రెస్‌పై ప్రజావ్యతిరేకత

సంచలన వాఖ్యలు చేసిన బీజేపీకేంద్ర మంత్రి

.. వివరాలు 2లో

## సిబ్బంది 24X7 అందుబాటులో ఉండాలి

### థర్మల్ కేంద్రాలలో బొగ్గు నిల్వలపై దృష్టి పెట్టండి

### విద్యుత్ ఉత్పత్తిపై ప్రతివారం నివేదిక ఇవ్వండి

### విద్యుత్ సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): కృష్ణ, గోదావరి పరివాహక ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లో నమోదవుతున్న వర్షపాతాలను దృష్టిలో పెట్టుకొని జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ట ఉ త్పత్తిని సాధించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని హైడల్ ప్రాజెక్టుల సీఈలను ఉప

మిగతా 2 లో





## బతుకమ్మ చీరలపై ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం

### గిఫ్ట్, వస్తు రూపంలో ఇచ్చుటకు నిర్ణయిస్తున్నట్లు సమాచారం

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఏటా బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరల అందించేది. కానీ వాటిలో నాణ్యత లేదని, దీంతో అటు మహిళలకు, ఇటు నేతన్నలకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ప్రస్తుతం

మిగతా 2 లో

## మేఘా కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్

### ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలింది

నల్గొండ, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): సుంకిశాల ప్రాజెక్టు పనులు చేపడుతున్న ఏజెన్సీ (మేఘా కంపెనీ)ని బ్లాక్ లిస్టులో పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, సీఎం చేతగానితనం వల్లే ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిందని వ్యాఖ్యానించారు. హడావుడిగా, ఆగమాగం పనులు చేయించడం వల్లే రిటైనింగ్ వాల్ కూలినట్టు సంబంధిత ఇంజనీర్లు తనతో చెప్పారని ఆయన అన్నారు. త్వరలోనే సుంకిశాలను సందర్శించి, అక్కడేం జరిగిందో ప్రజలకు

మిగతా 2 లో







## ఈ నెల 19న రాఖీ నేపథ్యంలో టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం

### కార్గో సెంటర్లలో కౌంటర్లు తెరిచేందుకు అధికారుల కసరత్తు

### సోదరులకు రాఖీలు పంపేందుకు వీలుగా నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): ఈ నెల 19వ తేదీన రాఖీ పండుగ నేపథ్యంలో టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. రాఖీ పండుగకు నాలుగైదు రోజుల ముందు నుంచి కార్గో సెంటర్లలో ప్రత్యేక కౌంటర్లు తెరిచేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న తమ సోదరులకు సోదరీమణులు రాఖీలు పంపేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ

మిగతా 2 లో

## ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌ను ప్రకటించిన సీఈసీ

### జనవరి 6న తుది జాబితా ప్రకటనతో ముగియనున్న షెడ్యూల్




తెలంగాణ బ్యూరో, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈనెల 20వ తేదీ నుంచి ఓటరు జాబితా సవరణ ప్రారంభమై జనవరి 6న తుది జాబితా ప్రకటనతో ముగియనుంది. ఆగస్టు 20 నుంచి అక్టోబరు 18వ తేదీ వరకు ఓటరు జాబితా సవరణలో భాగంగా

మిగతా 2 లో

## సిబ్బంది 24 X 7 అందుబాటులో ఉండాలి

**మొదటి పేజీ తరువాయి**

ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో థర్మల్, హైడల్ విద్యుత్తు ఉత్పాదనకు సంబంధించిన ఆ శాఖల సీఈలతో శనివారం భట్టి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతి ప్లాంట్ లో కనీసం 17రోజుల విద్యుత్ ఉత్పాదనకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మనమంతా నిబద్ధతతో, మనసుపెట్టి పనిచేయాలని, నిర్లక్ష్యానికి, అలసత్వానికి, ఆలస్యానికి తావు లేదని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేయడం అంటే ప్రజల కోసం నిరంతరం పనిచేయడం. విద్యుత్ శాఖ అంటేనే 24/7 పనిచేసే అత్యవసర శాఖ అని, అన్ని స్థాయిల్లోని అధికారులు, సిబ్బంది గుర్తుపెట్టుకోవాలన్నారు. సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పనిచేస్తున్నామని, పూర్తిగా సేవా దృక్పథంతో కూడిన బాధ్యతల్లో ఉన్నామని సిబ్బంది గుర్తించాలని తెలిపారు. ఎవరికైనా సమస్యలు ఉంటే వినేందుకు, వాటిని పరిష్కరించేందుకు 24గంటల పాటు తాను అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి, అధికారులు, సిబ్బందికి భరోసా ఇచ్చారు. విద్యుత్ ఉత్పాదనలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. సకాలంలో తీసుకోవాల్సిన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం, తద్వారా ఏర్పడిన నష్టాన్ని గుర్తు చేశారు. ఇక ఇప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదన్నారు. ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి, ఉత్పాదనకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఆదేశించారు. అధికారులకు ఎలాంటి సమస్యలున్నా%% వెంటనే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల మధ్యనే పోటీ

హైదరాబాద్, ఆగష్టు 10 (తీన్మార్ న్యూస్): బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి జైల్లో వేస్తారన్న నమ్మకం ఉందని, కేటీఆర్ చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసని కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత బీఆరెస్ ప్రభుత్వ హయంలో నాతో సహా బీజేపీ కార్యకర్తలను కేటీఆర్ హింసించిన తీరు, జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేదన్నారు. సీఎం రేవంత్ పై నమ్మకం పోయిన రోజు నుంచి కాంగ్రెస్‌తో జరగబోయేది యుద్ధమేనని, కాంగ్రెస్, బీఆరెస్ ఒక్కటైనా బీజేపీ ధాటికి తట్టుకోలేనంతగా యుద్ధం చేస్తామని బండి సంజయ్ పేర్కొన్నారు. బీజేపీలో బీఆరెస్ విలీనం కోసం చర్చలంటూ వచ్చిన వార్తలు అన్ని ఊహాగానాలేనని, అవుట్ డేటెడ్ బీఆరెస్ పార్టీతో చర్చలు జరుపాల్సిన అవసరం బీజేపీకి లేదన్నారు. కవిత బెయిల్ కు, బీజేపీకి ఏం సంబంధమని, సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీకి సంబంధముందా? అని, కోర్టు విషయాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా నిజాయితీగా పనిచేసే ఐఏఎస్ లకూ నేటికీ పోస్టింగ్ ఇవ్వడం లేదన్నారు. బీఆరెస్‌కు కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ మంచి పోస్టింగులిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనా విధానాలకు బీఆరెస్‌కు మధ్య తేడా లేకుండా పోయిందని, అతి తక్కువ సమయంలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని, పంచాయతీలకు నిధులిచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఏకగ్రీవ పంచాయతీలకు కూడా ప్రోత్సహక నిధులివ్వడం లేదని, కేంద్ర నిధులతోనే పంచాయతీలు నడుస్తున్నాయని స్పష్టం చేశారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లని, ఏ పార్టీ గెలిస్తే పంచాయతీలు అభివృద్ధి అవుతాయని గుండె మీద చేయి వేసుకుని ఆలోచించాలన్నారు. పంచాయతీలకు కేంద్రమే నిధులిస్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు ఇప్పటికైనా చెప్పడం శుభ పరిణామమన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూములు కొనుగోలు దందా బాధ్యతను కాంగ్రెస్ నేతకు అప్పగించిందని ఆరోపించారు.

**కాంగ్రెస్‌లో లుకలుకలు**

తమ్ముడి కోసమే సీఎం రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారనడం సరికాదని, రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్‌లో లుకలుకలు మొదలైనాయని, ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారని, ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉందన్నారు. పాతబస్తీలో రోహింగ్యాలున్న మాట వాస్తవమే కదా అని, ఆనాడు డిప్యూటీ సీఎం మహమూద్ అలీయే రోహింగ్యాల పునరావాస కేంద్రానికి రిబ్బన్ కటింగ్ చేశారు కదా? అని గుర్తు చేశారు. వక్ఫ్ బోర్డు భూములపై మొసలి కన్నీరు పెడుతున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## పలు కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర కేబినెట్

**మొదటి పేజీ తరువాయి**

ద్వారా రవాణా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయని, ఫలితంగా సరఫరా గొలుసులను క్రమబద్ధీకరించడం, ఆర్థిక వృద్ధి వేగవంతం అవుతుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు.

ఈ ప్రాజెక్టులు ఒడిశా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, జారండ్, బీహార్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ ఏడు రాష్ట్రాల్లోని 14 జిల్లాలను కవర్ చేయనుంది. భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్‌ను 900 కి.మీ. ఈ ప్రాజెక్ట్ పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్ నుండి తెలంగాణలోని వరంగల్ వరకు పూర్తి కారిడార్‌ను కనెక్ట్ చేస్తుందని మంత్రి వైష్ణవ్ అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ఎరువులు, బొగ్గు, ఇనుప ఖనిజం, ఉక్కు, సిమెంట్, బాక్సైట్, సున్నపురాయి, అల్యూమినియం పౌడర్, గ్రానైట్, బ్యాలస్ట్, కంటైనర్లు మొదలైన వస్తువుల రవాణాకు ఇవి ముఖ్యమైన మార్గాలు. సామర్థ్యం పెంపుదల పనుల వల్ల అదనపు సరుకు రవాణా జరుగుతుంది. రైల్వేలు సంవత్సరానికి 143 మిలియన్ టన్నులు, పర్యావరణ అనుకూలమైన ఇంధన-సమర్థవంతమైన రవాణా విధానం, వాతావరణ లక్ష్యాలను సాధించడంలో దేశం యొక్క లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించడంలో సహాయపడతాయి, చమురు దిగుమతి (32.20 కోట్ల లీటర్లు), తక్కువ కార్బన్ డయాక్సైడ్. ఉద్గారాలు (0.87 మిలియన్ టన్నులు) అంటే 3.5 కోట్ల చెట్ల పెంపకానికి సమానం అని మంత్రి చెప్పారు.

## బతుకమ్మ చీరలపై ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**

చీరలు పంపిణీ చేయొద్దనే నిర్ణయానికి వచ్చింది. అందుకు బదులుగా ఏం ఇస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది. ఏదైనా గిఫ్ట్ ఇద్దామా.. ఒకవేళ ఇస్తే అది వస్తు రూపంలో ఉండాలా.. లేక నగదు రూపంలో ఇవ్వాలా.. అనే విషయంపై సమాలోచన చేస్తున్నది. ఎవరికి ఇవ్వాలి.. అందుకు అర్హతలు ఏంటి అని విషయంపైనా కసరత్తు చేస్తున్నట్టు టాక్.

**ప్రతి ఏటా రూ.370 కోట్లు**

గత ప్రభుత్వం బతుకమ్మ చీరల కోసం ప్రతి ఏటా దాదాపు రూ.370 కోట్లు కేటాయించేది. అందులో సగం నిధులు దళారుల చేతిలోకి వెళ్లాయనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే చీరల నాణ్యతపై మహిళలు రొడ్డెక్కి ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటనలూ ఉన్నాయి. ప్రభుత్వం ఖర్చు చేసిన పైసలు తమకు ఇస్తే పండుగ ఖర్చులకు ఆసరాగా ఉంటుందని ఎక్కువ మంది మహిళలు అభిప్రాయపడ్డారు. నాటి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్న ప్రస్తుత ప్రభుత్వం అంతే మొత్తంలో మహిళలకు గిఫ్ట్‌గా ఇవ్వొచ్చని భావిస్తున్నట్టు ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి వెల్లడించారు. అయితే దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. త్వరలో సీఎం వద్ద జరిగే సమీక్షలో దీనిపై ఏదో ఒక డెసిషన్ తీసుకోనునే చాన్స్ ఉన్నదని వివరించారు. **ఇతర రాష్ట్రాల అమలవుతున్న స్కీమ్స్‌పై ఆరా**

వివిధ రాష్ట్రాల్లో ఆయా పండుగల సమయాల్లో అక్కడి ప్రభుత్వాలు ప్రజలకు ఎమైనా బహుమతులు ఇస్తున్నాయా? లేక వస్తువులు అందిస్తున్నాయా? నగదును అందజేస్తున్నాయా? అనే విషయాలపై అధికారులు ఆరా తీస్తున్నట్టు తెలిసింది. ఏపీలో సంక్రాంతి పండుగ సందర్భంగా అక్కడి ప్రజలకు ఉచితంగా చక్కెర, ఆయిల్, బెల్లం, నెయ్యి, శనిగలు, కందిపప్పు పంపిణీ చేశారు. ఇక్కడ కూడా అదే తరహాలో వస్తువులు ఇస్తే ఎలా ఉంటుంది? అనే డిస్కషన్ సైతం జరుగుతున్నట్టు తెలిసింది. ఇలాంటి వాటిలో అక్రమాలు జరిగే చాన్స్ ఉంటుందనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. మరోవైపు తెల్ల రేషన్ కార్డు హోల్డర్లకు రూ.200 లేదా రూ.250 నగదును చేతికి ఇవ్వడమో, లేకపోతే నేరుగా వారి బ్యాంకు అకౌంట్లలో వేయడమో చేస్తే ఎలా ఉంటుందనే కోణంలోనూ ఆరా తీస్తున్నట్టు తెలుస్తున్నది.

## రాష్ట్రంలో పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్త కార్డులు

**మొదటి పేజీ తరువాయి**

సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. ఇక, తర్వాత జరగబోయే మీటింగ్‌లో దీనికి సంబంధించిన విధివిధానాలను ఖరారు చేయనున్నారు. కాగా, రాబోయే రేషన్ కార్డులు స్వైపింగ్ కార్డ్స్ మోడల్‌గా ఇవ్వాలని నిర్ణయించినట్టు సమాచారం.

**కేబినెట్ సబ్ కమిటీలో నిర్ణయాలు ఇవే**

ఇదిలా ఉండగా తెలంగాణలో చాలా కాలంగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో లక్షలాది మంది కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా విధి విధానాలు రూపొందించి అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది.

# టెన్త్ మెమోను కాల్చేసిన పాఠశాల యాజమాన్యం..?

**మొదటి పేజీ తరువాయి**

తప్పనిసరి ఒరిజినల్ టెన్త్ మెమో సెక్యూరిటీ పర్పస్ అంటూ తీసుకున్నట్లుగా జయకృష్ణ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో డీఎస్సీ ఎగ్జామ్స్ వల్ల ప్రిపరేషన్ లో భాగంగా పాఠశాల యాజమాన్యం ముందస్తు అనుమతితో స్కూలుకు వెళ్లలేకపోయాడు బుద్ధ జయకృష్ణ. అప్పటికే యాజమాన్యం వారు కొత్త శాలరీ మరియు ఒరిజినల్ టెన్త్ మెమో బకాయి ఉన్నట్లు తెలిపారు. డిఎస్సి పరీక్ష నేపథ్యంలో ప్రిపేరేషన్లో భాగంగా బకాయి జీతం కోసం నిర్వాహకుడు శ్రీధర్ ను సంప్రదించగా పాఠశాలకు వస్తేనే జీతం ఇస్తాను అంటూ కోపోద్రేకులై ఒరిజినల్ మెమోని చేతుల్లోకి తీసుకోని చింపబోయారని.. కానీ అది లామినేషన్ చేయడం వల్ల అది చినగలేదని అదే సందర్భంలో అక్కడే ఉన్న టీచర్స్ మెమోని రక్షించే ప్రయత్నం చేశారని జయకృష్ణ అన్నారు. ఈ విషయం తెలిసిన సన్నిహితులు ముందయితే పరీక్ష ప్రశాంతంగా రాయి.. అనంతరం యాజమాన్యంను ప్రశ్నిద్దాం, పాఠశాలకు రావట్లేదు అనే కోపం అయి ఉంటిందని అభిప్రాయపడుతూ సలహాలతో విజయవంతంగా పరీక్షల రాసినట్లుగా.. అనంతరం పాఠశాల యాజమాన్యాన్ని సంప్రదించి మెమో ఇవ్వవలసిందిగా పలు మార్లు ప్రాధేయపడగా కొన్ని సార్లు వెతుకుతాం అని, కొన్ని సార్లు దొరకడం లేదని, మరి కొన్ని సార్లు బోర్డు నుండి తెప్పిస్తాం అని సమాధానం చెప్పినట్లుగా బుద్ధ జయకృష్ణ తెలియజేస్తూ కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ నేపథ్యంలోనే ఒక వ్యక్తి ద్వారా అట్టి ఒరిజినల్ మెమోని ఒకరితో అక్కడే ఉన్న పొయ్యిలో వేయించి కాల్చి వేసినట్లుగా సమాచారం రాగా జయకృష్ణ ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ఇక చేసేదేమి లేక తప్పని పరిస్థితిలో దామెర పోలీస్ స్టేషన్ లో న్యాయం కోసం జులై 23న పిర్యాదు చేయగా నేటికీ 19 రోజులు గడుస్తున్నాయి.. కానీ ఫలితం శూన్యం. కాగా జులై 29న పిర్యాదుదారునికి ఎలాంటి వివరణ ఇవ్వకుండా, న్యాయం జరగకుండా, కనీస సమాచారం తెలుపకుండా అట్టి పిర్యాదును క్లోజ్ చేసినట్లుగా సమాచారం వారి మొబైల్ కి వచ్చిందని పిర్యాదుదారు జయకృష్ణ తెలిపారు. ఈ సందర్భంలో పిర్యాదుదారునికి పిర్యాదు స్థితి తెలుపకుండానే క్లోజ్ చేయడం అనేది సాధారణ ప్రజలంటే చులకనా.. లేక పాఠశాల యాజమాన్యం పరపతి, డబ్బు పనిచేసిందా అనే అనుమానాలు రాక మానవు. ఇట్టి అన్యాయం పై సదరు పోలీస్ స్టేషన్ లో స్పందన, పట్టింపు తుతూ మంత్రంగా ఉన్నట్లుగా గ్రహించిన సదరు పిర్యాదుదారు హన్మకొండ డిఈఓ కార్యాలయంలో, వరంగల్ కలెక్టర్ కి సంబందించిన నకలు కాపీలు జతపరుస్తూ పిర్యాదు చేసినట్లుగా తెలియపరిచారు బుద్ధ జయకృష్ణ. ప్రభుత్వ ఉద్యోగం కోసం కొన్ని సంవత్సరాల నుండి వేచి చూసి రాత్రింభవళ్ళు చదివి చదివి పరీక్ష రాసి అతి చేరువకు వచ్చే సరికి చదువు చెప్పే వాడే చదువు చెప్పాలనుకునే వాడికి అన్యాయం చేయడం విద్యా వ్యవస్థకే మాయని మచ్చగా అవుతుంది. దీనిని ప్రతీ విద్యా అధికారి, ప్రతీ ఉపాధ్యాయుడు, ప్రతీ విద్యార్థి, ప్రతీ విద్యార్థి సంఘం ఈ ఘటనపై న్యాయం జరుగుటకు సహకరించాలని జయకృష్ణ పిలుపునిచ్చారు.

**తీన్మార్ దినపత్రిక ప్రతినిధి నిఘా టీం**

ముందుగా కేఎస్ఆర్ పాఠశాల నిర్వాహకుడు కాశెట్టి శ్రీధర్ కి ఫోన్ ద్వారా పై ఘటనపై వివరణ కోరగా జయకృష్ణ నుండి మెమో లు తీసుకోలేదని సమాధానం చెప్పారు. ఈ సందర్భంలోనే తీన్మార్ ప్రతినిధి మీ పాఠశాలలో ఏ ఒక్క టీచర్ నుండి కూడా ఒరిజినల్ మెమో లు తీసుకోనలేదా అని ప్రశ్నించగా కొంత మంది నుండి తీసుకున్నామని వివరణ ఇచ్చారు. కాగా తీన్మార్ ప్రతినిధి మరి కొత్త మందిని విచారించగా జయకృష్ణ నుండి ఒరిజినల్ టెన్త్ మెమో తీసుకున్నట్లు, అట్టి ఒరిజినల్ మెమో ను అక్కడే ఉన్న పొయ్యిలో కాల్చి వేసినట్లు సమాదానాలు చెప్తూ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంలో తీన్మార్ ప్రతినిధి దామెర పోలీస్ స్టేషన్ ఎస్ఐ అశోక్ ని ఫోన్ ద్వారా సంప్రదించి వివరణ కోరగా ఆ కేసు ఏఎస్ఐ కి అటాచ్ చేశాం అని విచారణ జరుగుతుందని అన్నారు. కాగా గత నెల 23న పిర్యాదు చేస్తే గత నెలే 29న పిర్యాదు క్లోజ్ చేసినట్లుగా మెసేజ్ వస్తే.. మరి పోలీసులు ఏ పిర్యాదు పై విచారణ జరుపుతున్నారు..? ఎలా జరుపుతున్నారు..? ఎందుకు క్లోజ్ చేశారు..? పిర్యాదు దారునికి పిర్యాదు స్థితి, పిర్యాదు ముగింపు వివరాలు తెలపకపోవడం వెనుక ఉన్న కారణాలు ఏంటి..? ఇక్కడే ఒక రహస్యం దాగి ఉంది.. అదే.. ఈ పాఠశాల నిర్వాహకుడు వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో ఓ ప్రభుత్వ ఉద్యోగి అని అతని పలుకు బడితో కానీ.. డబ్బు బలంతో కానీ ఇలా జరిగి ఉండవచ్చని సామాన్యుడికి న్యాయం సాధారణంగా రావడం కష్టం అని జయకృష్ణ వాపోయారు. ఎంజిఎంలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తు.. పాఠశాల నిర్వహించడం పట్ల, జరిగిన అన్యాయం పై న్యాయం చేయాలని వరంగల్ కలెక్టర్ ని కోరగా డిసీపీకి పిర్యాదునుబదిలీ చేయడం జరిగింది. ఇకనైనా విచారణ ఎలా జరుగుతుందనేది, అధికారులు న్యాయం వైపు ఉంటారా.. లేఖ ప్రభుత్వ ఉద్యోగి/పాఠశాల నిర్వాహకుడి పలుకుబడి కి దాసోహం అవుతారా అని వేచి చూడాల్సిందే..

### వరంగల్ మరియు హన్మకొండ కలెక్టర్లు సత్వర చర్యలు తీసుకోవాలి

**బాధితుడు బుద్ధ జయకృష్ణ**



చదువు చెప్పాలనుకునే వాడికి చదువు చెప్పే వాడే అన్యాయం చేయడం విద్యా వ్యవస్థకే మాయని మచ్చ. పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తే పోలీస్ స్టేషన్ అంటే సామాన్యుడికి అంత సాధారణంగా న్యాయం దొరకదేమో అనే రీతిలో నా పిర్యాదు స్థితి ఉంది. వరంగల్ కలెక్టర్ కి పిర్యాదు చేస్తే డిసీపీకి ఎండార్స్ చేయడం జరిగింది. ఎన్ని సంవత్సరాలనుండి కష్టపడి చదువుకుంటూ ప్రభుత్వ టీచర్ కావాలి, వయసు పై బడుతున్న తల్లిదండ్రులను చూసుకోవాలి అనే నా జీవిత ఆశయానికి ఒక్కసారిగా కేఎస్ఆర్ నిర్వాహకుడు సమాది చేసినట్టుగా అయ్యింది. నా భవిష్యత్ ఎంతో దిక్కు తోచని పరిస్థితి ఉంది. ఎంజిఎం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ పాఠశాల నిర్వహించడం పట్ల వరంగల్ కలెక్టర్ మరియు అన్యాయంగా నా ఒరిజినల్ టెన్త్ మెమో ని నాశనం చేయడం, నాకు అందించకపోవడంపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నాను.

## ఉద్యోగుల్లో పెరుగుతున్న అవినీతి ప్రజల ఆందోళన



**మొదటి పేజీ తరువాయి**

జీర్ణించుకోలేకపోతున్నారు. ఏం చేసినా కొద్ది రోజుల్లో మన ఉద్యోగం మనకు వస్తుంది లే అన్న ధీమా ఉద్యోగులకు వరంగా మారి ప్రజలకు శాపంగా మిగిలిందని అనుకుంటున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల అవినీతి వ్యవహారాలతో ప్రజలు విసిగి వేసారి పోతున్నారు. ఏ పని కావాలన్నా దానికో ధరను నిర్ణయించి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. జిల్లాలో ఉన్న ఏ ప్రభుత్వ కార్యాలయం వద్దకు వెళ్లిన చేతులు తడుపంది ఏ పని కాదన్న సంకేతాలను ఇస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఉద్యోగులు జాబ్ చార్ట్ లో ఉన్న విధంగా ఎందుకు పనిచేయడం లేదన్న ప్రశ్నలు ఓ పక్క ప్రజలను వేధిస్తుండగా వారి అవినీతి పనులు ప్రజలను కంటిమీద కొనుక్కు లేకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్య ప్రజలు ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లి తమకు అందవలసిన, హక్కుగా ఉండవలసిన పనులను పొందడం ఎంతో కష్టంగా మారిందని వాపోతున్నారు. ఈలాంటి పరిస్థితుల్లో సామాన్యులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు సంక్షేమ పథకాలు అందడం కష్టసాధ్యంగా మారిందన్న అభిప్రాయాలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న ఎస్సై అవినీతి కారణంగా ఏసీబీ అధికారులకు చిక్కిన విషయం తెలిసిందే. అదేవిధంగా స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్న మహబూబాబాద్ సబ్ రిజిస్టార్ తస్లీమా, వరంగల్ పోర్ట్ సబ్ రిజిస్టర్ గా కొంత కాలం విధులు నిర్వహించిన రాజేష్ తో పాటుగా పరకాల సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహించిన సునీత, ఓ ఎంఆర్ఓ, ఓ ఆర్టీసీ అధికారి, బిల్ కలెక్టర్స్, లంచాలు స్వీకరిస్తుండగా ఏసీబీ వాళ్లకు చిక్కిన విషయం జిల్లా ప్రజలను ఉక్కిరిబిక్కిచేస్తుంది. ఉద్యోగస్తులు నెలకు వేళల్లో జీతం తీసుకునేవారు ఇలాంటి నీచమైన పనులకు దిగజారటం ఏమిటి అని ముక్కున వేలేసుకుంటున్నారు. ఉద్యోగస్తులకు ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారైనా కౌన్సిలింగ్ నిర్వహించి వారి మనస్తత్వాలను మార్చాలి అన్న డిమాండ్ జిల్లా ప్రజలను వ్యక్తం చేస్తున్నారు. ఆ విధంగా చేసినట్లయితే కొద్ది మేరకైనా వారిలో మార్పు వచ్చి నాణ్యమైన సేవలు అందుతాయేమోనన్నా ఆలోచన ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కార్యాలయాలకు వెళ్లకుండా సాంకేతికత సహాయంతో ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకొని సేవలను పొందే విధంగా ప్రజల్లో మార్పులు తీసుకురావాలని కోరుతున్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్క వ్యక్తికి చెందిన సమాచారం ఆన్లైన్ లో ఉన్నప్పుడు వారు దరఖాస్తు చేసిన వెంటనే పొందే విధంగా ప్రభుత్వం యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఉద్యోగం నుండి తొలగించాలి**

ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పనులకు పాల్పడినట్లయితే వారిని శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు .జాబ్ చార్టులో ఉన్న విధంగా ఉద్యోగులు వారి విధులు నిర్వహించినప్పుడు ప్రజలకు నాణ్యమైన సేవలందుతాయన్న అభిప్రాయాన్ని జిల్లా ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది కొన్ని శాఖల్లోని అధికారులు లంచాలకు పాల్పడడం వల్ల నిజాయితీపరులైన అధికారులకు చెడ్డ పేరు వస్తుందని ప్రజలు అనుకుంటున్నారు. అవినీతి పనులకు పాల్పడి సస్పెండ్ అయితే ఆరు నెలల్లో తిరిగి ఉద్యోగం పొందుతామన్న ధీమా ఉండటం వల్ల ఉద్యోగుల్లో అవినీతి అంతం కావడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. వారిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించడంతోపాటుగా మరే రకమైన ఉద్యోగానికి వచ్చే విధంగా లేకుండా చూసే వ్యవస్థను ప్రభుత్వాలు తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఉద్యోగుల్లో పెరిగిపోతున్న అవినీతి వల్ల ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందక అనేక రకాలైన ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అంటున్నారు.

## వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లకు ప్రకటన

### బీఎస్సీ (హన్స్) మొదటి సం. ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



హైదరాబాద్, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లకు ప్రాసెస్ మొదలైనది. బీఎస్సీ (హన్స్) మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం ఈ నెల 12వ తేదీ ఆన్ లైన్ లో అప్లికేషన్లు తీసుకుంటామని సంస్థ కార్యదర్శి బడుగు సైదులు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వ ఇఏపీసెట్- 2024 ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థినీలు ఆన్లైన్ https://mjptbcwreis.telangana.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి, కరీంనగర్ లోని మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాలల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థినీలు వెంటనే దరఖాస్తు చేయాలని సూచించారు. ఇఏపీసెట్-2024 ప్రవేశ పరీక్షలో సాధించిన ర్యాంకు, రిజర్వేషన్ ప్రాతిపదికన విద్యార్థినీలను ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. సీటు సాధించిన విద్యార్థినీలు కాలేజీ హాస్టల్ లోనే ఉండాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న విద్యార్థినీ తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. లక్షా యాభై వేలు, పట్టణ ప్రాంతాల్లో నివసించే వారి వార్షిక ఆదాయం రూ.రెండు లక్షలకు మించరాదని స్పష్టం చేశారు. దరఖాస్తు చేయడంలో ఏమైనా సందేహాలు ఉంటే కార్యాలయ పనివేళల్లో 040-23328266 ఫోన్ నెంబర్లో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

## మేఘా కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలి

**మొదటి పేజీ తరువాయి**

వివరిస్తామని తెలిపారు. ఈ ప్రమాదంపై సిట్టింగ్ లేదా రిటైర్డ్ జడ్జితో జ్యూడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణభవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సుంకిశాల ప్రమాదం ఆగస్టు 2న జరిగిందని, దాదాపు వారం రోజుల పాటు ఆ విషయం బయటకు రాకుండా ప్రభుత్వం దాచిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్ల హైదరాబాద్ ప్రజలకు తీరని నష్టం జరిగిందని, కోట్లాది రూపాయల ప్రజల సంపద నీట మునిగిందని అన్నారు.

**మేడిగడ్డ కుంగితే వెంటనే బయటపెట్టినం**

హైదరాబాద్ నగరానికి తాగునీటి కష్టాలు ఉండకూడదని తాము సుంకిశాల ప్రాజెక్టు పనులను వేగంగా చేపట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ప్రాజెక్టును పట్టించుకోలేదని కేటీఆర్ అన్నారు. ఎండాకాలంలో నగరంలో నీటి తిప్పలు ఏర్పడడంతో, అప్పటికప్పుడు పనులు పూర్తి చేయాలంటూ అధికారులపై ప్రస్తుత ప్రభుత్వం ఒత్తిడి చేసిందని, ఇలా ఆగమాగం పనులు చేయడం వల్లే రిటైనింగ్ వాల్ కూలిందని ఆయన ఆరోపించారు. అధికారులు చెప్పినా వినకుండా గేట్లు అమర్చటం వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి కనీసం ఆ ప్రాజెక్టుపై రివ్యూ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మంచి జరిగితే మాది. చెడు జరిగితే బీఆర్ఎస్ మీద తప్పుడు ప్రచారం చేసే చిల్లర ప్రయత్నాలు వద్దు. పురపాలక శాఖను పర్యవేక్షించకుండా ఉన్న ముఖ్యమంత్రిదే దీనికి బాధ్యత. మేడిగడ్డ బ్యారేజీ కుంగితే మేము వెంటనే బయటపెట్టినం. ఆ ప్రాజెక్టుపై కాంగ్రెస్ అడ్డగోలు విమర్శలు చేసింది. అవన్నీ అబద్ధాలేనని తేలిపోయింది. ఇప్పుడు అక్కడ పది లక్షల క్యూసెక్కుల వరద పోతున్నా బ్యారేజీ చెక్కు చెదరలేదు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉన్నా కేసీఆర్‌కు పేరు వస్తదని ఈ ప్రభుత్వం ఆ పనిచేయడం లేదు' అని కేటీఆర్ దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ప్రమాదం జరిగితే ఎన్డీఎస్ఏ వచ్చిందని, ఇప్పుడు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంపై బీజేపీ వాళ్లు ఎందుకు మాట్లాడటం లేదు? ఈ విషయంలో బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని అనుకోవాలా? అని ఆయన అన్నారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, కేపీ వివేకానందగౌడ్ ఉన్నారు.

**కనీసం రివ్యూ చేయరా?**

సుంకిశాల ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం తప్పు లేకుంటే, జరిగిన ప్రమాదాన్ని ఇన్ని రోజులుగా ఎందుకు దాచారని కేటీఆర్ ప్రశ్నించారు. అసెంబ్లీ జరిగేటప్పుడు రాష్ట్రంలో ఏదైనా మంచి జరిగినా, చెడు జరిగినా సభలో ప్రకటించాలన్న సంప్రదాయం ఉందని ప్రభుత్వం ఆ పని కూడా చేయలేదని విమర్శించారు. తప్పు ఒప్పుకోవాల్సి వస్తుందనే ఈ విషయాన్ని ఇన్నాళ్లూ దాచారు. ఇప్పుడేమో బీఆర్ఎస్ మీద నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఈ ప్రమాదం జరిగిన విషయం తెలియదా? తెలిసి పట్టించుకోలేదా.. ఒక వేళ సీఎంకు ఈ విషయమే తెలియదంటే మాత్రం ఇది సిగ్గుచేటు. ఆయనకు పాలనపై పట్టు లేనట్టే. కానీ, ఆయనకు తెలుసు అనే నేను అనుకుంటున్నా. ఈ ప్రమాదం గురించి తెలిసి కూడా, కనీసం రివ్యూ చేయకుండా అమెరికా వెళ్లిపోవడమేంది.. ఇంతకంటే బాధ్యతా రాహిత్యం మరొకటి ఉండదు' అని ఆయన విమర్శించారు.

## ఈ నెల 19న రాఖీ నేపథ్యంలో టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి**

అధికారులు పేర్కొన్నారు. రాఖీలతో పాటు స్వీట్ బాక్సులు, బహుమతులు, ఇతర సామగ్రిని కూడా పంపే అవకాశం కల్పించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు రాఖీలను పంపించుకోవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం అన్ని బస్టాండ్లలోని కార్గో సెంటర్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్గో సెంటర్లలో బుక్ చేసిన 24 గంటల్లోనే రాఖీలను డెలివరీ చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. కార్గో అధికారులు కౌంటర్లు తెరవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, రాఖీల రవాణా ధర ఇంకా ఖరారు కాకపోవడంతో ఉన్నతాధికారుల అనుమతి కోసం వేచి ఉన్నారు. రాఖీల రవాణకు సంబంధించిన ధరల విషయంలో సోమవారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌ను ప్రకటించిన సీఈసీ

**మొదటి పేజీ తరువాయి**

బూత్ లెవల్ అధికారులు(బీఎల్‌వో)లు ఇంటింటికీ తిరిగి పేర్లను పరిశీలిస్తారు. అవసరమైతే పోలింగ్ స్టేషన్ల సర్దుబాటు, మార్పులు చేస్తారు. అధికారుల పరంగా చేయాల్సిన బాధ్యతలన్నింటినీ అక్టోబరు 28 కల్లా పూర్తి చేయనున్నారు. ముసాయిదా ఓటరు జాబితాను అక్టోబర్ 29న ప్రచురిస్తారు. అక్టోబరు 29 నుంచి నవంబర్ 28 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. డిసెంబర్ 24లోగా దరఖాస్తులను పరిశీలిస్తారు. తుది ఓటరు జాబితాను 2025 జనవరి 6న ప్రచురిస్తారు. 2025 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఓటు హక్కు కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును ఎన్నికల సంఘం కల్పించింది. కొత్త ఓటు, చిరునామా మార్చుకోవడం, చనిపోయిన వారి పేర్లను తొలగించడం, ఓటరు వివరాలు సవరించుకోవడానికి అవకాశాన్ని కల్పించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఉపకులాల రిజర్వేషన్ సరే... లెక్కలు సంగతేంటీ

ఆధిపత్య కులాలను చేర్చడం లేదా రిజర్వేషన్ ప్రయోజనాల నుండి అర్హులైన కులాలను మినహాయించడం వంటి వివరాలు కూడా ఖచ్చితమైన డేటా అందుబా టులో ఉన్నట్లయితే మాత్రమే నిర్ధారించబడతాయి. ఈ నేపథ్యంలోనే కులనిర్మూలన దృక్పథాన్ని సమర్థించే ప్రజాస్వామిక శక్తులన్నీ అఖిల భారత కుల గణనను గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. జనాభా వారీగా కుల డేటా ఆధారంగా రిజర్వేషన్ల విస్తరణకు కూడా ఇది ఉపయోగపడుతుంది. కులగణన జరిపినట్లయితే కుల గణన డేటాను ఏర్పాటు చేసినట్లయితే ఫాసిస్ట్ శక్తులు భారత, రాష్ట్ర పగ్గాలను నియంత్రించడానికి భయపడుతున్నారు. అందువల్ల వారు అఖిల భారత కులగణనను సామాజిక సామరస్యాన్ని నాశనం చేస్తుందని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అత్యంత అణగారిన కులసమూహాలు భరిస్తున్న చారిత్రక అన్యాయాలను తొలగించే సాధనంగా భారతదేశంలో కుల ఆధారిత రిజర్వేషన్ మొత్తం మార్గం (పథం) అనేక సామాజిక, -రాజకీయ, చట్టపరమైన సవాళ్లతో చుట్టుముట్టబడింది. నేడు మన ముందున్నటువంటి కీలకమైన ముఖ్య అంశం ఏమిటంటే మనుస్మృతిచే ఉపమానవులుగా భావించబడిన 'అంటరాని' షెడ్యూల్డ్ కులం (ఎస్సి) లేదా 'దళితులు'లోని ఉప-కుల సమూహాల మధ్య రిజర్వేషన్ ప్రయోజనాల అసమాన పంపిణీ గురించి నేడు చర్చ జరుగుతున్నది. దీనికి సంబంధించి, కొన్ని రాష్ట్ర శాసన సభలు ఉపకులాల ఆధారంగా రిజర్వేషన్ కోసం చట్టాలను రూపొందించినప్పటికీ, 2009 నుండి ఉపకుల రిజర్వేషన్లు అమలులో మాత్రం దీనికి సంబంధించి తమిళనాడు రాష్ట్రంలో మాత్రమే అత్యంత విజయవంతమైనది. మరోవైపు, కర్ణాటకలో ఉపకులాల రిజర్వేషన్‌పై 2012లో సదాశివ కమిషన్ తన నివేదికను సమర్పించింది. కర్ణాటకలోని వరుసగా వచ్చిన ప్రభుత్వాలు అది సిఫార్సు చేసిన షెడ్యూల్డ్ కులాల అంతర్గత కోటాను అమలు చేయలేకపోయాయి. అయితే అఖిల భారతస్థాయిలో ఉపకుల సమూహాల మధ్య రిజర్వేషన్ల అసమాన పంపిణీతో సహా కులాంతర అసమానతలు, అసమానతలకు సంబంధించి సమగ్రమైన, ఖచ్చితమైన డేటా ఇప్పటికీ లేదు. అటువంటి డేటా గనుక ఉన్నట్లయితే షెడ్యూల్డ్ కులములు/ షెడ్యూల్డ్ తెగలులోని అత్యంత వెనుకబడిన, అట్టడుగు వర్గాలను గుర్తించడంలో, వారి సమర్థవంతమైన అభ్యున్నతికి సంబంధించిన విధానాలను రూపొందించడంలో కూడా సహాయపడుతుంది. ఆధిపత్య కులాలను చేర్చడం లేదా రిజర్వేషన్ ప్రయోజనాల నుండి అర్హులైన కులాలను మినహాయించడం వంటి వివరాలు కూడా ఖచ్చితమైన డేటా అందుబాటులో ఉన్నట్లయితే మాత్రమే నిర్ధారించబడతాయి. ఈనేపథ్యంలోనే కులనిర్మూలన దృక్పథాన్ని సమర్థించే ప్రజాస్వామిక శక్తులన్నీ అఖిల భారత కుల గణనను గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. జనాభావారీగా కుల డేటా ఆధారంగా రిజర్వేషన్ల విస్తరణకు కూడా ఇది ఉపయోగపడుతుందికులగణన జరిపినట్లయితే కుల గణన డేటాను ఏర్పాటు చేసినట్లయితే మనువాద బ్రాహ్మణ, ఫాసిస్ట్ శక్తులు భారత, రాష్ట్ర పగ్గాలను నియంత్రించడానికి భయపడుతున్నారు. అందువల్ల వారు అఖిల భారత కుల గణనను సామాజిక సామరస్యాన్ని నాశనం చేస్తుందని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు కుల నిర్మూలన దిశలో మొదటి అడుగువేయాలనే దానికి కుల గణన అనివార్యమైన చర్య. కులం నిర్దిష్ట వాస్తవికతను గుర్తించడానికి కులగణన ప్రధానంగా ఎంతో ఉపయోగపడుతుంది. ఎస్సి, ఎస్టిలకు ఉపకుల రిజర్వేషన్లపై ఏడుగురు సభ్యులతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం ఆగస్టు 2వ తేదీ ఇచ్చిన తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది. కులాంతర అసమానతలను నిర్ణయించడానికి మొదటి అడుగు అయిన అనివార్యమైన, విశ్వసనీయమైన కులగణన ఆవశ్యకత గురించి ఈ తీర్పు అసలు ప్రస్తావించలేదు. తమ పరిశీలనలో 'ఉప-కులం' తీర్పులో భాగమైన న్యాయమూర్తులు కూడా కట్టుబడి ఉండకపోయినా, షెడ్యూల్డ్ కులాల వర్గానికి కూడా 'క్రీమీలేయర్' అజెండాను విస్తరించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారని వెల్లడించారు. తీర్పులో భాగమైన జస్టిస్ బిఆర్ గవాయ్ ప్రత్యేకించి రిజర్వేషన్ ప్రయోజనాల నుండి వారిని పూర్తిగా మినహాయించడానికి 'ఎస్సిలు, ఎస్టిలలో క్రీమీలేయర్‌ని గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఒక విధానాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్థికస్థితి మార్పు అనేది అంటరానితనం, కుల అణచివేతను మార్చదు అనే అవగాహనను ఇది ఘోరంగా ఉల్లంఘించడమే అవుతుంది. ఒకవైపు క్రీమీలేయర్, ఆర్థికంగా బలహీన వర్గాల (ఇడబ్ల్యు ఎస్) రిజర్వేషన్‌లు రెండింటినీ సమర్థిస్తూ అదే సమయం లో షెడ్యూల్డ్ కులం/ షెడ్యూల్డ్ తెగలులో ఉపకులాల రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు నిలబడిన హిందుత్వ ఫాసిస్ట్ శక్తుల మొత్తం వర్ణపటం కూడా ఇదే దృక్పథాన్ని పంచుకుంటుంది. ఒకవైపు సుప్రీం కోర్టు ఉపకుల తీర్పును సమర్థిస్తూ, మరొక వైపు వ్యతిరేకిస్తున్న శక్తులు, వారి మిత్రపక్షాల ద్వంద్వ ఆటను అన్ని కుల వ్యతిరేక ప్రజాతంత్ర శక్తులు చూడాల్సిన సమయం ఆసన్నమైంది. కులగణన ద్వారా కులానికి సంబంధించిన నిర్దిష్టమైన, సాక్ష్యం-ఆధారిత డేటాను సేకరించడం, బహిరంగంగా విడుదల చేయడంపై వారికి అయిష్టత. ఈ చర్య ద్వారా బ్రాహ్మణ పాలక వర్గాల ఉద్దేశం ఎస్సి/ ఎస్టి రిజర్వేషన్‌లను పలుచన చేయడం, అయోమయాన్ని నాటడం, అంటరాని, అణగారిన కులాల మధ్య అనైక్యతను బలోపేతం చేయడం దీన్ని ముఖ్య ఉద్దేశం. ఇది అత్యంత అణగారిన వర్గాలను మోసం చేయడం కోసమే ఉద్దేశించినది.

# హర్ ఘర్ తిరంగా యాత్ర విజయవంతం చేద్దాం

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి





మక్తల్, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలిపించారు. ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని ఆయన అన్నారు. అనంతరం మక్తల్ పట్టణ కేంద్రంలోని స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల పరిశుభ్రతలో భాగంగా మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి శుభ్రపరిచి పూలమాలతో ఘన నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, జిల్లా కార్యదర్శి నాగప్ప, బీజేపీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలలో స.హ చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి

## రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలి



నారాయణపేట, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు పంతికి చిన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారీగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సరైన సమాచార హక్కు చట్టం బోర్డులు లేవు. కొన్ని కార్యాలయాల్లో పాత అధికారుల పేర్లతో ఉన్న బోర్డ్ లు ఉంటే తొలగించి, ప్రస్తుత కొత్త అధికారుల పేర్లతో బోర్డులు ఏర్పాటు చేసి, అందులో పౌర సమాచార అధికారుల పేర్లు, సహాయ పౌర సమాచార అధికారుల పేర్లు, అప్లిట్ అధికారుల పేర్లు వారి మొబైల్ నెంబర్లతో సహా రాయాలి. రాష్ట్రంలోని చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో సరైన ఆర్టీఐ - 2005 బోర్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడి సమాచారం ఎవరిని అడగాలో తెలియని పరిస్థితిలో ఉన్నారనీ, అందుకు అన్ని ప్రభుత్వ శాఖలలో సెక్షన్ 5(2), 5(3) ప్రకారం సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి అని అన్నారు. అలాగే ప్రభుత్వం వెంటనే సమాచార కమిషన్ నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జ్ ఎడ్ల కురుమయ్య, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు మ్యాతారి గోపాల్, కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి జిందప్ప, అసెంబ్లీ నాయకులు గణేష్, మండల నాయకులు సందకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# గంజాయి స్వాధీనం.. నలుగురి అరెస్ట్




కాటారంగంజాయి విక్రయిస్తున్న యువకుడితో పాటు కొనుగోలు చేస్తున్న మరో ముగ్గురిని శుక్రవారం పోలీసులు కాటారం మండల కేంద్రానికి సమీపంలోని చింతకాని క్రాస వద్ద పట్టుకున్నారు.
ఎస్సై మ్యాక అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం గంజాయి సరఫరా చేస్తున్నారనే సమాచారం మేరకు చింతకాని క్రాస్ వద్ద పోలీసులు రెక్కి నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేటకు చెందిన బొంతల రమేశ్ అనే యువకుడు ద్విచ క్రవహనంపై గంజాయి తీసుకువచ్చి భూపాలపల్లికి చెందిన సాదు వినయ్, కొయ్యూర్ కు చెందిన లకావత్ రాహుల్ అలియాస్ బొడ్డేశ్, కాటారంకు చెందిన జాడి గణేశ్ అనే యువకులకు అప్పగించాడు. ఈ క్రమంలో పోలీసులు గంజాయితో పాటు యువకులను అక్కడికక్కడే చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి 1.4 కేజీల గంజాయిని స్వాధీనపర్చుకొని నలుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. నిందితుల నుంచి రెండు ద్విచక్రవాహనాలు, రెండు ముబైల్ ఫోన్లు స్వాధీనపర్చుకున్నట్లుగా తెలిపారు. మహారాష్ట్రకు చెందిన గుర్తు తెలియని వ్యక్తి వద్ద రూ.28 వేలకు గంజాయి కొనుగోలు చేసినట్లు విక్రయదారుడు రమేశ్ అనే వ్యక్తి ఒప్పుకున్నట్లు ఎస్సై వివరించారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఎస్సైతో పాటు కానిస్టేబుళ్లు హరికుమార్, జంపన్న, సాంబశివరావు, శ్రీనివాస్, రఘు, లవన్, లక్ష్మిరాజం, హోంగార్డు తిరుపతి ఉన్నారు.

# భారీగా ఎస్సైల బదిలీలు




కంటేశ్వర్: మల్టీ జోన్ పరిధిలో పలువురు ఎస్సైలకు స్థానచలనం కలిగిస్తూ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. మల్టీ జోన్ -1 పరిధిలోని 40 మంది ఎస్సైలకు స్థాన చలనం కలిగింది. అందులో నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన ఎస్సైలను ట్రాన్స్ ఫర్ చేశారు. నిజామాబాద్ జిల్లాకు కేటాయించబడిన ఎం.డి. యాసర్ అరాహత్ కు 2వ టౌన్ ఎస్ హెచ్ వోగా అక్కడ పని చేస్తున్న రాంను సిరికొండ ఎస్ హెచ్ ఓగా బదిలీ చేశారు. 3వ టౌన్ ఎస్సై ప్రవీణ్ ను ఆదిలాబాద్ జిల్లా బోథ్ పోలీస్ స్టేషన్ ఎస్సై-1గా,నిజామాబాద్ లో పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న శ్రీకాంత్ 4వ టౌన్ ఎస్ హెచ్ వోగా, 4వ టౌన్ లో పని చేస్తున్న ట్రాఫిక్ ఎస్సైగా స్థానచలనం కలిపించారు. నిజామాబాద్ కు కేటాయించబడిన కె. వెంకట్రావ్ కు 5వ టౌన్ ఎస్ హెచ్ వోగా, నవీపేట్ ఎస్సై యాదగిరిని మోపాల్ ఎస్సైగా, వేల్పూర్ ఎస్ హెచ్ వో వినయ్ కుమార్ ను నవీపేట్ ఎస్ హెచ్ వోగా, బోధన్ రూరల్ ఎస్ హెచ్ వో నాగ్ నాథ్ ను వేల్పూర్ ఎస్ హెచ్ వోగా, కమ్మర్ పల్లి ఎస్ హెచ్ వో రాజశేఖర్ ను బోధన్ రూరల్ ఎ స్ హెచ్ వోగా, మోర్తాడ్ ఎస్ హెచ్ వో అనిల్ రెడ్డి కమ్మర్ పల్లి పీఎస్ కు, భీంగల్ పోలీస్ స్టేషన్ ఎస్సై హరిబాబును నందిపేట్ ఎస్ హెచ్ వోగా ట్రాన్స్ ఫర్ చేశారు. నిజామాబాద్ రూరల్ ఎస్ హెచ్ వో మహేష్ ను భీంగల్ కు బదిలీ చేయగా, మోపాల్ ఎస్ హెచ్ వో గంగాధర్ ను ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై-1గా నిజామాబాద్ కేటాయించబడిన సంజీవరావును మహిళ పోలీస్ స్టేషన్ ఎస్సై గా, ధర్పల్లి ఎస్ హెచ్ వో విక్రమ్ ను నగరంలోని 1వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా నిజామాబాద్ లో పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న నారాయణను మెండోరాకు, నిజామాబాద్ కు కేటాయించిన హబీబ్ ఖాన్ ను బోధన్ టౌన్ 2వ ఎస్సైగా, ఎన్ఐబీలో ఉన్న బాబురావును నిజామాబాద్ రూరల్ పీఎస్ 2వ ఎస్సైగా, సీఎస్ బీలో ఉన్న కె.నర్సయ్య 3వ టౌన్ పీఎస్ 2వ ఎస్సైగా, పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న 5వ టౌన్ 2వ ఎస్సైగా, పీసీఆర్ లో ఉన్న సత్యంను డిచ్ పల్లి 2వ ఎస్సైగా, పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఉదయ్ కుమార్ ను 4వ టౌన్ 2వ ఎస్సైగా, విఠల్ రావును నిజామాబాద్ సీసీఎస్ కు, దేవకుమార్ ను సీసీఆర్ బీకి, వి.ఆర్. లో ఉన్న హన్మండ్లును 2వ టౌన్ రెండవ ఎస్సైగా, చంద్రమోహన్ కు సీసీఎస్ కు, నిర్మల్ జిల్లా కుంటల ఎస్ హెచ్ వో రజనీకాంత్ ను ముప్కాల్ ఎస్ హెచ్ వోగా, అక్కడ ఉన్న భాస్కరచారిని కుంటల ఎస్ హెచ్ వోగా, రుద్రూర్ ఎస్ హెచ్ వో అప్పారావును ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ ఎస్ హెచ్ వోగా, బోథ్ ఎస్ హెచ్ వో రామును ఏర్గట్ల ఎస్ హెచ్ వోగా, ఏర్గట్ల ఎస్ హెచ్ వో మచ్చేంధర్ ను బోధన్ టౌన్ ఎస్సై 1గా, బజార్ హత్నూర్ ఎ స్ హెచ్ వో నరేష్ ను బాల్కొండ ఎస్ హెచ్ వోగా, భైంసా ఎస్సై1 మహ్మద్ షరీఫ్ ను 1వ టౌన్ రెండవ ఎస్సైగా, డిచ్ పల్లి ఎస్సై మహేష్ ను 3వ టౌన్ ఎస్ హెచ్ వోగా, నిజామాబాద్ రూరల్ 2వ ఎస్సై రామారావును విఆర్ కు, 5వ టౌన్ 2వ ఎస్సై పాండేరావును విఆర్ కు బదిలీ చేశారు.

# దశదినకర్మలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు



మంగపేట, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): మంగపేట మండలంలోని కమలాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల మరణించిన మండల రవీందర్ భార్య మండల రమ, ఇనుగాల జనార్దన్ రెడ్డి కూమార్తె భవాని రెడ్డి (సిరి) దశదిన కర్మలకు హాజరైన మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తుమ్మ మల్లారెడ్డి పీఏసీఎస్ డైరెక్టర్ సిద్ధాంశెట్టి లక్ష్మణరావు గ్రామ పార్టీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ పబ్బోజు సత్యనారాయణ వట్టే కృష్ణారెడ్డి పగడాల వెంకటరెడ్డి గోమాస చదర్రావు అనిల్ రెడ్డి ఇస్సాబోయిన సాంబయ్య ఆకుల ప్రభాకర్ కోరుకొప్పుల రాంబాబు తిమ్మంపేట సోషల్ మీడియా ఇంచార్జి పూజారి సతీష్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# గుడుంబా తరలిస్తున్న బైక్ స్వాధీనం ఒకరి అరెస్ట్



## అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు

పరకాల, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): ఎక్సైజ్ స్టేషన్ పరకాల ఫరిది లోని పెద్దకోడేపాక శివారులో రూట్ వాచ్ నిర్వహించి గంగిరెణిగూడెం నుండి పెద్దకోడేపాక కు గుడుంబా రవాణా చేస్తున్న గుగులోత్ రాజ్ తండి మాన్యను పట్టుకొని అతడి వద్దనుండి ఒక బైక్,(20) లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకొని అతడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ రూట్ వాచ్ లో ఎస్ఐ సులోచన, కాన్స్టేబుల్ అఖిల్ కుమార్ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యోగి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): జర్నలిస్ట్ యోగి, కూతురు ఆధ్య మృతి చెందగా విషయం తెలుసుకున్న వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్ తాను ఎంచుకున్న జర్నలిజం మార్గంలో అవిశ్రాంతంగా కృషి చేశారని, యోగి జీవితం ఇలా అర్ధాంతరంగా ముగియడం బాధాకరమన్నారు. ఒక మంచి మిత్రున్ని కోల్పోయామని అన్నారు. తన మరణం ఎంతో కలిచి వేసిందని అన్నారు.

# మండల సోషల్ మీడియా ఇంచార్జ్ ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



మంగపేట, ఆగస్టు 10 (తీన్మార్ న్యూస్): శనివారం మంగపేట మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి మరియు కుటుంబ సభ్యులు గత కొద్దీ రోజుల నుండి జ్వరంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూక్యా జంపన్న ఈరోజు వారి ఇంటివద్దకు వెళ్లి శ్రీహరి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తనవంతు ఆర్థిక సహాయం అందజేశారు.
వీరి వెంట నాజార్ ఖాన్, విక్రమ్, పిల్లలమర్రి వేణు, మూగల రాము,సాధనపల్లి రవి తదితరులు పాలుగోన్నారు.

# నేను రాను బాబోయ్ సర్కార్ దవాఖానాకు..

- నియోజక వర్గం కేంద్రం లో..
- పేరుకే పెద్దాసుపత్రి - ప్రథమ చికిత్సలకే పరిమితం..
- వేదిస్తున్న వైద్యుల కొరత..
- చాలీచాలని బెడ్ లు..
- విశ్రాంతి గదే వార్డ్..







అశ్వారావుపేట: అశ్వారావుపేట నియోజక వర్గం కేంద్రం అయినప్పటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ నియోజక వర్గం ఏర్పడి 20 ఏళ్ళు పూర్తి కావస్తున్నా అభివృద్ధి మాత్రం ఎక్కడా వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. అశ్వారావుపేట లో పెద్ద ఆసుపత్రి ఉన్నా ప్రథమ చికిత్స కే పరిమితం అవుతుంది. నేటికి మలేరియా,డెంగ్యూ వ్యాధులకు సైతం సరైన వైద్యం అందుబాటులో లేదంటే వైఫల్యం ఎవరిది? వైద్య విధాన పరిషత్ యాజమాన్యం లో 30 పడకలతో సామాజిక ఆరోగ్య కేంద్రం ఉంది. పేరుకు మాత్రం పెద్ద ఆసుపత్రి కాని అత్యవసర రోగులకు ప్రథమ చికిత్స కే పరిమితం అయ్యే పరిస్థితి ఉంది. ప్రతీ నియోజక వర్గం కేంద్రంలో 100 పడకల ఆసుపత్రులు నిర్మాణం అవుతున్నాయి. ఇక్కడా మంజూరు అయింది కానీ నిర్మాణం ఛాయలు ఏమీ కనిపించడం లేదు. ప్రస్తుతం ఈ ఆసుపత్రి ప్రాంగణంలో గతేడాది ఐటీడీఏ నిధులతో విశ్రాంతి గది ఒకటి నిర్మించారు. ఇపుడు వార్డు గా వినియోగిస్తున్నారు. ఒక్కో బెడ్ కు ఇద్దరేసి రోగులు ను సర్ధుబాటు చేస్తున్నారు. ఈ ఆసుపత్రిలో 16 మంది వివిధ వైద్య రంగాల లో నిపుణులైన వైద్యులు ఉండాలి. కానీ 12 మంది వైద్యులు ఇక్కడ ఉన్నా 5 గురు మాత్రమే విధుల్లో ఉన్నారు. మరో 7 గురు డిప్యుటేషన్ లో వేరు వేరు ఆసుపత్రుల్లో పనిచేస్తున్నారు. పోస్టింగ్ ఒక చోట పని మరోచోట అన్నట్లు. ఉన్న ఈ అయిదుగురు లో జనరల్ మెడిసిన్,ఆర్థోపెడిక్,డెంటల్,గైనకాలజిస్ట్, అనస్థటిస్ట్ లలో ఇరువురు ఇన్ పేషెంట్ లను పర్యవేక్షిస్తారు. మరో ఇరువురు ఔట్ పేషెంట్ లను చూస్తారు. అత్యవసర వైద్యంలో మాత్రమే మత్తు వైద్యుడు అవసరం ఉంటుంది. నర్సింగ్ సిబ్బంది సైతం 12 మంది ఉండాలి ప్రస్తతం ఎనిమిది మంది మాత్రమే ఉన్నారు. మిగతా వారు డిప్యుటేషన్ పై విధులు నిర్వహిస్తున్నారు. మొత్తం 30 బెడ్ లకు గానూ డయాలసిస్ వైద్య విభాగానికి 5,కాన్పులు,ఇతర మహిళల వైద్య విభాగంలో 10,ఇతర అన్ని రకాల ఇన్ పేషెంట్ లకు 14,ప్రమాద క్షతగాత్రులకు అత్యవసరం వైద్యం అందించడానికి 1 బెడ్ ఇలా 30 బెడ్ లు ఉన్నాయి. ప్రస్తుతం వాతావరణం,తరుణ వ్యాధులు విపరీతంగా పెరగడంతో రోజు వారీ 200 మంది పైగా ఆసుపత్రికి వైద్యానికి వస్తున్నారు. శనివారం నాటికి 68 మంది రకరకాల వ్యాధులు, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వర పీడితులు ఇన్ పేషెంట్ లు గా ఉన్నారు. వీరికోసం వార్డ్ లు లేకపోవడంతో విశ్రాంతి గదిలోనే వార్డ్ గా మార్చి ఒక్కో బెడ్ కు ఇద్దరేసి చొప్పున సర్ధుబాటు చేస్తున్నారు. ఎక్స్ రే,స్కానింగ్,రక్త సేకరణ,డయాలసిస్ లాంటి అధునాతన వైద్య పరికరాలు ఉన్నా సరిపడినంత గదులు లేకపోవడంతో ప్రజలకు ప్రయోజనం చేకూరే పరిస్థితి లేదు. ఇదంతా చూస్తే చూసి మురవ - చెప్పుకుని ఏడవ అన్న సామెత చందం గా ఉంది. కనీసం ఆసుపత్రి నిర్వహణకు సూపరింటెండెంట్ కూడా లేకపోవడంతో ఆలనా పాలనా లేని ఆసుపత్రి గా తయారైందని అక్కడి సిబ్బందే వాపోతున్నారు.

# సుంకిశాల సైడ్ వాల్ కూలిపోవడంపై సమగ్ర దర్యాప్తు జరపాలి: జూలకంటి రంగారెడ్డి

- సీపీఐ(ఎం) పరిశీలన బృందం సందర్శన



పెద్దవూర: సుంకిశాల ప్రాజెక్టు సైడ్ వాల్ కూలిపోవడంపై సమగ్ర దర్యాప్తు జరపాలని, అందుకు బాధ్యులైన వారిపై చట్ట రిత్యా చర్య తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ పడిపోయిన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. నిర్మాణం చేస్తున్న మెగా ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ కంపెనీ కాల పరిమితిలో నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.

దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఈ ప్రాజెక్టుపై జరుగుతున్న పనులను పర్యవేక్షించడం లేదన్నారు. కూలిపోయిన సమయంలో పనిచేసే వాళ్ళు లేకపోవడం వల్ల ప్రాణ నష్టం జరగలేదన్నారు. పర్వేదుల నుండి సుంకిశాల ప్రాజెక్టు వరకు రోడ్డు అద్వానంగా ఉన్నదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు కూడా చేయలేదని చెప్పారు. నిర్మాణం చేస్తున్న సంస్థ కొన్ని జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని, వరదలు పైనుండి వస్తున్నప్పుడు సిమెంటు పనులు చేయడం, సరిగా క్యూరింగ్ కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జరుగుతున్న పనులపై నిరంతరం పర్యవేక్షణ పెట్టి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రతినిధి బృందంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు బండా శ్రీశైలం, కూనురెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పి నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, షేక్ బషీర్, పూల సత్యనారాయణ, దుబ్బ రామచంద్రం, బాపు రెడ్డి తదితరులు ఉన్నారు.

# జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ట ఉత్పత్తికి అన్ని చర్యలు చేపట్టాలి..



హైదరాబాద్: జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ఠ ఉత్పత్తికి చీఫ్ ఇంజినీర్లు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలతోపాటు పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నందున వీలైనంత ఎక్కువ ఉత్పత్తిపై థర్మల్, హైడల్ ప్రాజెక్టుల సీఈలు దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన థర్మల్, హైడల్ విద్యుత్ ఉత్పాదకతకు సంబంధించి మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఆ శాఖల సీఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు.

**మనది నిరంతరం పని చేసే శాఖ..**

థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతి ప్లాంట్‌లో కనీసం 17రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు నిబద్ధతతో పని చేయాలని స్పష్టం చేశారు. పనిలో నిర్లక్ష్యం, అలసత్వాకి తావు లేదని హెచ్చరించారు. విద్యుత్ శాఖ అంటేనే ప్రజల కోసం నిరంతరం పని చేసే శాఖ అని చెప్పుకొచ్చారు. 24/7 పని చేయాల్సిన అత్యవసర శాఖ అనే విషయాన్ని అధికారులు, సిబ్బంది గుర్తుపెట్టుకోవాలని హితవుపలికారు.

**వారానికో నివేదిక పంపండి..**

విద్యుత్ ఉత్పత్తిలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భట్టి విక్రమార్క అధికారులకు చెప్పారు. సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, తద్వారా ఏర్పడిన నష్టం గురించి అధికారులకు వివరించారు. ఇకపై నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదని చెప్పారు. ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి, ఉత్పాదకతకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.

**ఏమైనా సమస్యలు ఉంటే నాకు చెప్పండి..**

విద్యుత్ శాఖలో పని చేసే ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వినేందుకు, పరిష్కరించేందుకు తాను 24గంటలూ అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఒకవేళ తాను అందుబాటులో లేకుంటే సమస్యలను విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో జేఎమ్డీ శ్రీనివాస్, ఎనర్జీ ఓఎస్డీ సురేందర్ రెడ్డి, జెన్కో డైరెక్టర్లు, సీఈలు హాజరయ్యారు.

# కోయంబత్తూరులో అతి పెద్ద క్రికెట్ స్టేడియం..

హైదరాబాద్: భారత్లోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియాన్ని కోయంబత్తూరులో నిర్మించేందుకు తమిళనాడు సర్కారు సన్నద్ధమవుతోంది. సీఎం స్టాలిన్ ఈ ఏడాది ఏప్రిల్లో హామీ ఇచ్చారు. ఆ రాష్ట్ర క్రీడాబి,వృద్ధి సంస్థ డీపీఆర్కు టెండర్లను ఆహ్వానించింది. ఒండిపూదూర్ ప్రాంతా న్ని స్టేడియం నిర్మాణానికి ఎంపిక చేసినట్లు సమాచారం. ప్రస్తుతం చెన్నైలోని చిదంబరం స్టేడియం తమిళనాడులో కీలక స్టేడియంగా ఉంది.

# మెట్‌పల్లిలో పోలీసుల అత్యుత్సాహం.. మహిళపై లాఠీ ఝులిపించారు..



కరీంనగర్ : కరీంనగర్ జిల్లా పరిధిలోని మెట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. గొడవ పడ్డ ఓ దంపతులిద్దరూ మెట్‌పల్లి పోలీసు స్టేషన్‌కు వచ్చారు. పోలీసు స్టేషన్ ఎదుటనే భార్యాభర్తలిద్దరూ మరోసారి గొడవ పడ్డారు. దీంతో ఏఎస్ఐ ఆంజనేయులు, ఓ హెడ్ కానిస్టేబుల్.. ఆ దంపతుల వద్దకు చేరుకున్నారు.

ఇక వారిద్దరిని విడిపించే క్రమంలో ఇద్దరు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఏఎస్ఐ ఆంజనేయులు.. మహిళపై లాఠీ ఝులిపించారు. లాఠీతో కొడుతూ.. ఆమెను భయపెట్టిస్తూ పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతాల నుంచి తరిమేశాడు ఏఎస్ఐ. హెడ్ కానిస్టేబుల్ కూడా ఆమె పట్ల దురుసుగా ప్రవర్తించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మహిళపై చేయి చేసుకున్న ఇద్దరు పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

జనగామలో న్యాయవాద దంపతులపై దాడి..జనగామలో న్యాయవాద దంపతులపై సీఐ రఘుపతిరెడ్డి, ఎస్సై తిరుపతి, తదితర పోలీసు సిబ్బంది కలిసి దాడి చేసిన సంగతి తెలిసిందే. వీరిని బదిలీ చేసి చేతులు దులుపుకోకుండా బాధ్యులైన వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన నిరాహార దీక్షా శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

# ఇంజనీరింగ్ కాలేజీల పిటిషన్లు డిస్మిస్



హైదరాబాద్: సీట్ల పెంపునకు రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ అనుమతివ్వడం లేదంటూ పలు ప్రయివేటు ఇంజనీరింగ్ కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. సీట్ల పెంపుదల, సీట్ల తగ్గింపు వంటి అధికారం రాష్ట్రానికే ఉందని జస్టిస్ భాస్కర్‌రెడ్డి తీర్పు చెప్పారు. ఇది ప్రభుత్వ విధాన నిర్ణయమని పేర్కొన్నారు. ఆయా కాలేజీల్లో ఏ కోర్సులకు అనుమతివ్వాలో, ఏ కాలేజీలకు అనుమతి ఇవ్వరాదో, ఏ సీట్లను పెంచాలో, ఏ సీట్లను తగ్గించాలో అనేది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ అధికారమని తీర్పు చెప్పారు. తమ అప్లికేషన్లను ఉన్నత విద్యాశాఖ తిరస్కరించిందని దాఖలైన 25కుపైగా కాలేజీల పిటిషన్లను కొట్టివేశారు. కంప్యూటర్ కోర్సు, దాని అనుబంధ కోర్సులను, సీట్లను పెంచుకోవడానికి జెన్‌టీయు ఎన్వోసీ ఇచ్చిందనీ, ఆ తర్వాతే ఏఐసీటీఈకి దరఖాస్తు చేసుకుంటే.. అది తనిఖీలు నిర్వహించి మౌలిక వసతులు, బోధనా సిబ్బంది ఉన్నారని చెప్పి పర్మిషన్లు ఇచ్చిందన్నారు. ఉన్నత విద్యా శాఖ అనుమతితో వాటిని ప్రారంభించాలన్న షరతు కారణంగా అప్లికేషన్లు పెట్టుకుంటే ప్రభుత్వం తిరస్కరించదని పిటిషనర్ల న్యాయవాదులు వాదన. అవసరాలకు అనుగుణంగా డిమాండ్‌కు తగ్గట్టుగా సీట్ల పెంపు, కుదింపు వంటి నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుంటుందని ప్రభుత్వ న్యాయవాది వాదన. అనంతరం పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది.

**యావజ్జీవ శిక్ష రద్దు చేసిన హైకోర్టు**

హత్య కేసు నిందితుడికి మహబూబ్‌నగర్ కోర్టు 2015లో విధించిన యావజ్జీవ శిక్షను హైకోర్టు రద్దు చేసింది. శాంతమ్మ అనే మహిళ మృతదేహాన్ని అప్పాయిపల్లిలో 2014లో గుర్తించారు. వద్దె రాజు అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని ఆమెకు చెందిన వస్తువులను సీజ్ చేశారు. ఈ కేసులో పోలీసులు రాజును విచారించి ఇతర మహిళల హత్య కేసులో కూడా పాల్గొన్నట్టు అతను ఒప్పుకున్నట్టుగా తేల్చారు. దీనిపై దాఖలు చేసిన చార్జిషీట్ మేరకు ప్రాసిక్యూషన్ వాదనను కింది కోర్టు ఆమోదించింది. దీనిపై రాజు దాఖలు చేసిన అప్పీల్‌ను అనుమతిస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. కింది కోర్టు తీర్పును రద్దు చేసింది. కింది కోర్టు తీర్పుతో పదేళ్లుగా జైల్లోనే ఉన్న రాజును విడుదల చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.

# పెట్టుబడి సాయం లేనట్లేనా?

- ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా అందని రైతు భరోసా
- విధివిధానాలు ఖరారు చేయని ప్రభుత్వం
- ఆందోళన చెందుతున్న రైతులు



మల్హర్ రావు: వానాకాలం సీజన్ ఆరంభమై రెండు నెలలు గడుస్తున్నా రైతులకు పెట్టుబడి సాయం అందించడంపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసు కోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు భరోసా అందిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొంది. గత యాసంగి సీజన్లో పాత పద్ధతిలోనే ఎకరానికి రూ.5 వేల చొప్పున సాయం అందించారు. వర్షాకాలం సీజన్ లో మార్పులు చేసి సాగు చేసే భూములను లెక్కించి సాయం అందిస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అలాగే బడ్జెట్ సమావేశాల్లో చర్చించి ఎన్ని ఎకరాల వరకు రైతుభరోసా అందించాలనే నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ పెద్దలు వెల్లడించారు. శాసనసభ సమావేశాలు ముగిసిపోయినా పెట్టుబడి సాయంపై ఎలాంటి స్పందన లేదు. గతంలో మండలంలో 9,560 మంది రైతులు ఉండగా 8,150 మందికి రూ.6,83,99,841 కోట్ల సాయం అందించారు. గతంలో ఎన్ని ఎకరాలు ఉన్నా రైతుబంధు అందించారు. తాము మాత్రం పక్కాగా వ్యవసాయ భూములు అందులోను పరిమితిని విధించి రైతు భరోసా అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఇప్పటి వరకు రైతుభరోసా అంశంపై ఎలాంటి చర్చ లేకపోయింది. రుణమాఫీ రెండో విడత అమలు చేయగా, మూడో విడత మాఫీ సొమ్ము కోసం రైతులు నిరీక్షిస్తున్నారు. రైతుభరోసాపై ప్రభుత్వం ప్రకటిస్తే తప్ప తాము ఏమి చేయలేమని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు, ట్రాక్టర్ల అద్దె కోసం ఇప్పటి వరకు ఖర్చు చేసినా కలుపు ఇతర పనుల కోసం డబ్బులు అవసరమని రైతులు అంటున్నారు. పెట్టుబడి సాయం త్వరగా అందించాలని కోరుతున్నారు.

# వేములవాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి కి కృషి చేస్తా..

వేములవాడ: పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. వేములవాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వీటిడీఏ వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ, నిధులు రూ. 30 లక్షలతో రాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా నూతనంగా తీర్చిదిద్దే పనులకు, వేములవాడ లోని మురుగు నీరు రాజన్న ఆలయ గుడి చెరువులో కలవకుండా వేములవాడ మున్సిపల్ నిధులు రూ. 3 కోట్లతో నిర్మాణా నికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం వీటిడీఏ నిధులు రూ. 2 కోట్లతో వేములవాడ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎకరం విస్తీర్ణంలో పార్క్, ఈ సందర్భంగా పార్క్ లో ఏర్పాటు చేసిన ఫౌంటెన్ ను నిర్మించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాజన్న ఆలయ సమీపంలో ఉన్న అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు ఒక ఫౌంటెన్ ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ఒక మినీ పార్కు లాగా ఏర్పాటు చేస్తామని వివరించారు. గుడి చెరువులో కలుస్తున్న మురుగునీరు పట్టణ అవతలి వైపు నుండి తీసుకుపోవడానికి రూ.మూడు కోట్లతో నేడు భూమి పూజ చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులు. మొదటి ప్రాధాన్యతలో ఆలయ విస్తరణ చేపడతామని, ఇటీవలే రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులను కేటాయించామని చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాం. వీలైనంత త్వరలో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. గతంలో నేను శృంగేరి పీఠం ని దర్శించుకున్న సమయాన రాజన్న ఆలయ అభివృద్ధిపై వారితో చర్చించానని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పార్క్ లో ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు, పరికరాలు ప్రభుత్వ విప్, కలెక్టర్ అందరితో కలిసి పరిశీలించారు. పార్క్ ఆవరణలో ఆధునిక టెక్నాలజీతో టాయిలెట్స్ పురుషులు, మహిళల కోసం రెండు వేరువేరుగా నిర్మించాలని, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, స్నాక్స్ కోసం స్టాల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. పట్టణంలోని చిన్నారులకు మార్నింగ్, ఈవినింగ్ వాకర్స్ కు ఎంత ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్ రావు, కమిషనర్ అన్వేష్, వీటీడీఏ సెక్రటరీ అన్సారీ, తహసిల్దార్ అర్బన్ మహేష్ కుమార్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి పోలీస్ అధికారులు..సిబ్బంది పని చేయాలి..

## జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్: ఛాలెంజ్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి పెండింగ్ కేసులపై నెల వారి సమీక్ష సమావేశం ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేయాలి కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి,

ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి, ప్రతి గ్రామాల్లో సిసి కేమేరాల సంఖ్య పెంచాలి

ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా సిబ్బందితో నేర సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్, కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతు. జిల్లాలో ఎక్కువగా నేరాలు జరిగే ప్రాంతాల్లో హాట్ స్పాట్ లను ఏర్పాటు చేసి అదునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి క్రైమ్ మ్యాపింగ్ తయారు చేసి అక్కడ నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి తెలియజేయడం జరిగింది. అలాగే గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు కోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి ఛాలెంజ్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి, క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేస్తూ వారి యొక్క పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. సైబర్ నేరాల నియంత్రణ గురించి సిసి కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలోఆయా గ్రామాల పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సంగు పోగు మహేందర్, తూప్రాన్ డి.ఎస్పి. వెంకట రెడ్డి, సైబర్ క్రైమ్ డి.ఎస్పి, సుభాష్ చంద్ర బోస్, జిల్లా సిఐ లు ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# చైర్మన్, జయాబచ్చన్ మధ్య వాగ్వాదం

న్యూఢిల్లీ: రాజ్యసభలో ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్, ఎంపీ జయా బచ్చన్ మధ్య వాగ్వాదం జరిగింది. ఫలితంగా కాసేపు సభలో గందరగోళం నెలకొంది. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కించపరిచారంటూ ధన్‌కర్..జయాబచ్చన్‌పై అసహనం వ్యక్తం చేశారు. అయితే..జయా బచ్చన్ కూడా అదే స్థాయిలో ధన్‌కర్‌పై మండి పడ్డారు. అంత గట్టిగా ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఫలితంగా ఒక్కసారిగా వాగ్వాదం మొదలైంది. తాను ఓ నటినని చెప్పి జయా బచ్చన్ ఎవరు బాడీ లాంగ్వేజ్ ఎలా ఉందో అర్థం చేసుకోగలనని, ఇలా గట్టిగా మాట్లాడడం సరికాదని అన్నారు. "నేను ఆర్టిస్ట్‌ని. ఓ మనిషి బాడీ లాంగ్వేజ్, ఎక్స్‌ప్రెషన్స్‌ని బట్టి ఎలా మాట్లాడుతున్నారో అర్థం చేసుకోగలను. మీరు చాలా గట్టిగా మాట్లాడుతున్నారు. ఇది ఏ మాత్రం సరికాదు. మీరు ఛైర్మన్ హోదాలో ఉన్నప్పటికీ మనమంతా ఒక్కటే"

– జయా బచ్చన్, ఎంపీ

ఈ వ్యాఖ్యలు చేస్తుండగానే జగ్‌దీప్ ధన్‌కర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమె స్పీచ్‌ని అడ్డుకున్నారు. దయచేసి కూర్చోండి అని మందలించారు. మీరు సెలబ్రిటీ అయితే అయుండొచ్చని కానీ సభా మర్యాదలు పాటించాలని తేల్చి చెప్పారు. "జయా జీ దయచేసి కూర్చోండి. మీకు బయట చాలా గొప్ప పేరుండొచ్చు. ఓ యాక్టర్ ఎవరైనా డైరెక్టర్ చెప్పినట్టే చేయాలి. ఇప్పటి వరకూ చేసింది చాలు. మీరు సెలబ్రిటీ అయితే అయుండొచ్చు. కానీ సభా మర్యాదలంటూ కొన్ని ఉంటాయి. వాటిని కచ్చితంగా పాటించాల్సిందే"

– జగ్‌దీప్ ధన్‌కర్, రాజ్యసభ ఛైర్మన్

అంతకు ముందు కూడా ఇదే విధంగా ఇద్దరి మధ్యా వాగ్వాదం జరిగింది. పది రోజుల్లో దాదాపు నాలుగు సార్లు ఇద్దరి మధ్యా ఇలాంటి వాదనలే కొనసాగాయి. జయా అమితాబ్ బచ్చన్ అని పిలవడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిసారీ భర్త పేరు ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. తమకంటూ ఓ గుర్తింపు ఉందని స్పష్టం చేశారు. తన భర్త సాధించిన విజయాలకు గర్వంగానే ఉన్నప్పటికీ..మహిళలకు ప్రత్యేక గుర్తింపు అంటూ లేకుండా చేస్తున్నందుకు బాధగా ఉందని అన్నారు జయా బచ్చన్. దీనిపైనా జగ్‌దీప్ ధన్‌కర్ సమాధానమిచ్చారు. ఎలక్షన్ సర్టిఫికేట్‌లో పేరు ఎలా ఉంటే..అలాగే పిలిచినట్టు క్లారిటీ ఇచ్చారు. కావాలంటే పేరు మార్చుకోవచ్చని, అందుకు వెసులుబాటు ఉందని స్పష్టం చేశారు. అయితే ఈ పరిణామాల మధ్య అమితాబ్ బచ్చన్ చేసిన ట్వీట్ సంచలనమవుతోంది. పరోక్షంగా ఈ వివాదంపైనే పోస్ట్ పెట్టారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "సమయం చాలా బలమైంది. ఏం జరగాలన్నా వేచి చూడక తప్పదు" అని పోస్ట్ పెట్టారు అమితాబ్. మరి ఈ వివాదానికి ఈ పోస్ట్‌కి ఏదైనా సంబంధం ఉందా లేదా అన్నది మాత్రం క్లారిటీ లేదు.

# పచ్చదనం స్వచ్ఛ ధనం నిరంతర ప్రక్రియ

## అందరూ భాగస్వామ్యం కావాలి.

## పచ్చదనం తో కాలుష్య నియంత్రణ

హైదరాబాద్: నగరాన్ని స్వచ్ఛ పచ్చ నగరంగా మార్చాలన్న ధ్యేయంతో ముందుకు వెళ్తున్నామని, అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పిలుపు నిచ్చారు.స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాసబ్ ట్యాంక్ లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ లు పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. కాలుష్య రహిత సమాజానికి పాటు పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో ఈ ఐదు రోజుల పాటు అన్ని వర్గాల ప్రజలకు పరిశుభ్రత, పచ్చదనం పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించామని తెలిపారు. నగరంలోని అన్ని కాలనీలలో,గార్బేజ్ పాయింట్లలో గార్బేజిని,సి అండ్ డి వేస్ట్ ను క్లీన్ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా నగరంలో ఈ సంవత్సరం 50 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా, ఇప్పటివరకు 13 లక్షల మొక్కలు నాటడం పూర్తయిందని తెలిపారు. సచ్చదనం పచ్చదనం నిరంతరంగా కొనసాగుతుందని అదేవిధంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని, అప్పుడే భవిష్యత్ తరాలకు స్వచ్ఛ గాలిని అందించగలుగుతామన్నారు.డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాలుష్య రహిత సమాజానికి పాటుపడాలని కోరారు. ఆరోగ్యకర జీవనానికి పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, మొక్కలు నాటాలన్నారు.గ్రేటర్ లో ఫారెస్ట్ విస్తీర్ణం పెరిగినట్లు నట్లు డిప్యూటీ మేయర్ అన్నారు. నగరంలో ప్రజల ఆహ్లాద రంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అవసరమాన్నారు. కమిషనర్ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ, నగరాన్ని పరిశుభ్ర స్వచ్ఛ నగరంగా అభివృద్ధి చేసుకోవడం అందరి సామాజిక బాధ్యతని అన్నారు. నగర వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటాలన్నారు. చెట్లను రక్షిస్తే చెట్లు మనని రక్షిస్తాయని పేర్కొన్నారు. పరిశుభ్రతతోనే దోమలను నివారించవచ్చని దోమలతో వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించగలుగుతామని తెలిపారు. హైదరాబాద్ నగరం పూర్తి పరిశుభ్రత, పచ్చదనం సంతరించుకునేలా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రేటర్ లో 38 లోకేషన్స్ లలో ప్రజా ప్రతినిధులు సహకారంతో మొక్కలు నష్టినట్లు ప్రజలకు అవడమైన మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఇప్పటి వరకు ,సుమారు5.5 లక్షల మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వన మహోత్సవం సందర్భంగా 38 లోకేషన్స్ లో సుమారు 15 వేల మొక్కలు నాటినట్లు కమిషనర్ ఆమ్రపాలి కాట పేర్కొన్నారు.అంతకు ముందు కళాశాల ఆవరణలో మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్,నాంపల్లి శాసనసభ్యులు మొక్కలు నాటారు. అధికారులు, విద్యార్థులు, కార్పొరేటర్లు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.అనంతరం విద్యార్థులకు, కాలని వాసుల కు ఈ సందర్భంగా మొక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, యు బి డి అడిషనల్ కమిషనర్ సునంద, యు బి డి మేనేజర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్, కళాశాల ఉద్యోగులు,విద్యార్థులు, ఎల్ఐసి ఉద్యోగులు, ఎన్ సి సి స్టూడెంట్స్, కార్పొరేటర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆ రోడ్డు.. ఓ నరకం..!

- ఇరుక్కుపోతున్న బస్సులు..పడిపోతున్న వాహనదారులు
- అత్యవసరంలో సమయానికి ఆస్పత్రికి చేరుకోలేని పరిస్థితి
- అత్యంత అధ్వాన్నంగా మారిన కరంజి రోడ్డు
- మోకాళ్లలోతు గుంతలతో తరుచూ ప్రమాదాలు
- నిధులు మంజూరైనా..విడుదల కాని వైనం
- ఏండ్లుగా తిప్పలు పడుతున్న 40గ్రామాల ప్రజలు




ఆదిలాబాద్ : ఆదిలాబాద్ నుంచి భీంపూర్ మండలానికి వెళ్లాలంటే అక్కడి ప్రజలు నిత్య నరకాన్ని అనుభవిస్తున్నారు. పూర్తిగా గుంతలమయంగా మారిన ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి. ఈ రోడ్డుపై ప్రయాణం అంటేనే వామ్మో అని భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఏదేని సామగ్రి తీసుకొని వెళ్లాలంటే అద్దె వాహనాలు సైతం ఈ రోడ్డు గుండా వచ్చేందుకు విముఖత చూపిస్తుంటారు. ఎప్పుడో 20ఏండ్ల క్రితం వేసిన ఈ రోడ్డును పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని జందాపూర్- నుంచి కరంజి వరకు సుమారు సుమారు 40కి.మి దూరం ఉంది. ఇప్పటికే జందాపూర్ నుంచి భీంపూర్ మండల కేంద్రం వరకు రెండు వరుసల రహదారి పూర్తయింది. నిపాని నుంచి భీంపూర్ మద్యలో ఓ మూడు కిలో మీటర్ల రోడ్డును అలాగే వదిలేశారు. భీంపూర్ తర్వాత వచ్చే ధనోర నుంచి కరంజి వరకు సుమారు 16కి.మి దూరం రోడ్డు అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డు గుండా బస్సులో ధనోర నుంచి కరంజికి వెళ్లాలంటే గంటపైనే సమయం పడుతుంది. బస్సులు, ఇతర వాహనాలు ఎక్కడ మద్యలో ఆగిపోతాయోనని భయం కూడా వెంటాడుతోంది. అడుగుతీసి అడుగులో మోకాళ్లలోతు గుంతలు ఉండటంతో బస్సులు రెండు సార్లు అదుపు తప్పాయి. పలువురు వాహనదారులు తీవ్రంగా గాయపడిన సందర్భాలున్నాయి. అదుపు తప్పితే ప్రమాదం తప్పదనే భావన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా అటు వైపు సుమారు 40 గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి రావాలంటే ఈ రోడ్డు గుండానే రావాల్సి ఉంటుంది. అత్యవసరంలో ఆసుపత్రికి వెళ్లాలంటే సమయానికి చేరుకోలేని పరిస్థితి ఉంది. కనీసం అంబులెన్సులు కూడా సమయానికి చేరుకోలేని పరిస్థితి. వర్షాకాలంలో మరింత దుర్భరంగా మారుతోంది. గుంతల్లో నీళ్లు నిల్వ ఉండటంతో ఎక్కడ ఏ గుంత ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాల బారినపడటం సాధారణ విషయంగా మారింది.

### నిధులు మంజూరైనా..నిర్మాణంలో నిర్లక్ష్యం..!

అత్యంత దుర్భరంగా ఉన్న కరంజి రోడ్డును పునర్మించాలని ఆయా గ్రామాల నుంచి డిమాండ్లు వెల్లువెత్తాయి. 2022లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 16కి.మి రోడ్డు నిర్మాణానికి రూ.18కోట్లు మంజూరుచేసింది. కానీ సకాలంలో నిధులు విడుదల చేయని కారణంగా గుత్తేదారులు పనులు ప్రారంభించడానికి ముందుకురాలేదు. దీంతో ప్రభుత్వం నిధులు మంజూరుచేసినా విడుదల చేయని కారణంగా రోడ్డు నిర్మాణానికి నోచుకోవడం లేదు. 20ఏండ్ల క్రితం నిర్మించిన ఈ రోడ్డు కేవలం ఓ ఐదేండ్లు మాత్రమే రాకపోకలకు సులువుగా ఉంది. ఆ తర్వాత గుంతలు పడటంతో అప్పటి నుంచి సుమారు పదిహేనేండ్లుగా అటువైపు గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి రావాలంటే తిప్పలు పడుతున్నారు. కేవలం ప్రయాణానికి కాకుండా ఇంటికి, వ్యవసాయానికి, ఇతరాత్ర పనులకు అవసరమయ్యే సామగ్రిని తీసుకెళ్లేందుకు కూడా నానా అవస్థలు పడుతున్నారు. ధనోర నుంచి కరంజి వరకు బస్సు ప్రయాణం కనీసం గంట సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు దృష్టిసారించి ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

# చోరీ కేసులో నలుగురు అరెస్టు

కదిరి: సత్యసాయి జిల్లా కదిరిలో షాపులో ఏళ్లుగా పనిచేస్తున్న నమ్మకస్తుడే యజమాని ఇంట్లో చోరీకి స్కెచ్ వేశాడు. స్నేహితులతో కలిసి చోరీ చేసి, పోలీసులకు దొరికిపోయి కటకటాలపాలయ్యాడు. పట్టణంలోని మదనపల్లి రహదారిలోని యామినీ మెడికల్ స్టోర్ యజమాని ఇంట్లో చోరీ కేసును పోలీసులు ఛేదించారు. నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఆ వివరాలను కదిరి పట్టణ పోలీసు స్టేషన్‌లో జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. పట్టణానికి చెందిన మధుసూదన్ మదనపల్లి రహదారిలో యామినీ వెటర్నరీ మెడికల్ స్టోర్ నిర్వహిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో షాపు, మొదటి అంతస్తులో ఆయన ఇల్లు ఉంది. పట్టణంలోని నిజాంవలీ కాలనీకి చెందిన షేక్ హైదర్‌వలీ షాపులో పదేళ్లుగా పనిచేస్తుండేవాడు. వ్యసనాలకు బానిసయ్యాడు.వాటిని తీర్చుకునేందుకు అప్పులు చేశాడు. ఈ నేపథ్యంలో ఈనెల 5న మెడికల్ షాపు నిర్వాహకుడు మధుసూదన్ 11.30 లక్షల నగను ఇంట్లోని బీరువాలో ఉంచి అదేరోజు బెంగళూరు వెళ్లారు. విషయం భార్య కల్యాణికి చెప్పారు. విషయం తెలుసుకున్న హైదర్‌వలీ ఆ డబ్బు కొట్టేయాలని పథకం పన్నాడు. అందులో భాగంగా నిజాంవలీ కాలనీకి చెందిన మిత్రులు షేక్ అల్తాఫ్, కేదారి మహేష్?తో కలిసి స్కెచ్ వేశాడు. ఐదో తేదీ మధ్యాహ్నం మెడికల్ షాపులో మధుసూదన్ భార్య కల్యాణి, హైదర్‌వలీ ఉన్నారు. కల్యాణి కంటపడకుండా అల్తాఫ్, మహేష్ వారి ఇంట్లోకి చొరబడేలా హైదర్‌వలీ సూచనలిచ్చాడు.వారు ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉంచిన నగదు, 1.34 కిలోల వెండి వస్తువులను అపహరించుకుని వెళ్లిపోయారు. చోరీ చేసిన సొమ్ము నిజాంవలీ కాలనీకే చెందిన ఖాజాపీరా వద్ద ఉంచారు. షాపు యజమాని మధుసూదన్ 5వతేదీ అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇంటికి చేరుకున్నారు. 6న ఉదయమే బీరువాలో డబ్బు చూసుకోవడానికి తెరిచారు. బీరువాలో డబ్బు కనిపించకపోవడంతో భార్యను అడిగారు. ఆమె తెలియదని చెప్పడంతో బీరువాను క్షుణ్ణంగా పరిశీలించారు. బీరువాలోని నగదుతోపాటు వెండి వస్తువులు కూడా చోరీ అయినట్లు గుర్తించారు. బాధితుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ శ్రీలత.. పట్టణ సీఐ పుల్లయ్య, ఎస్ఐ బాబ్‌జాన్‌తో కలిసి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. రెండు బృందాలుగా విడిపోయి, దర్యాప్తు చేపట్టారు.

# ఎంజీఎంలో శిశువును పీక్కుతిన్న కుక్కలు..

వరంగల్ : వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. నిన్న సాయంత్రం 6 గంటలకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఎస్పీఎఫ్ ఆవరణలో ఒక నవజాత శిశువును కుక్కలు పీక్కుతిన్న ఘటన చోటుచేసుకుంది. ఎంజీఎం క్యాజువాలిటీ వార్డు పక్కనున్న ముళ్ళ పొదల్లోకి శిశువుని కుక్కలు ఈడ్చుకు వెళుతుండగా సెక్యూరిటీ చూసి వైద్యులకు సమాచారం ఇచ్చారు. కుక్కలు నవజాత శిశువు యొక్క బొడ్డు భాగంతో పాటు ఒకకాలు తినేశాయి.

ఎంజీఎం ఆస్పత్రి ఆవరణలో పసికందును కుక్కలు పీక్కు తిన్న ఘటన అప్పటికే కుక్కలు సగం శరీరం తినేయడంతో శిశువు ఆడ శిశువా..మగ శిశువా అన్నది గుర్తుపట్టలేకపోయారు. ఈ ఘటన పైన పోలీసుల కేసు నమోదు చేసి కుక్కలు పసికందును ఎక్కడి నుంచి తీసుకువచ్చాయి అనే వివరాలను సేకరిస్తున్నారు. కాగా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి ఆవరణలో చోటుచేసుకున్న నవజాత శిశువును కుక్కలు పీక్కు తిన్న ఘటనపై వరంగల్ కలెక్టర్ సత్య శారద ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపైన విచారణకు ఆదేశించారు.

### విచారిస్తున్న అధికారులు

డిసిపి స్థాయి అధికారులు ఈ ఘటన పైన ప్రస్తుతం విచారణ చేస్తున్నారు. ఎంజీఎం ఆసుపత్రిలోని సీసీ కెమెరాల ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు. శిశువును కుక్కలు ఎక్కడ నుండి తీసుకు వచ్చాయి అన్న దానిపై విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనకు బాధ్యులు ఎవరు అన్నది విచారిస్తున్నారు. నవజాత శిశువును కుక్కలు పీక్కు తిన్న ఘటనపై స్పందించిన ఎంజీఎం సూపరింటెండెంట్ ఇదిలా ఉంటే ఎంజీఎం ఆస్పత్రిలో కుక్కలు పసికందును పీక్కు తిన్న ఘటనపై ఎంజీఎం సూపరింటెండెంట్ స్పందించారు. ఎంజీఎం ఆసుపత్రిలో సహజ కాన్పులు జరగవని, ఈ వారం రోజుల్లో ఏ విధమైన కాంప్లికేటెడ్ సిజేరియన్ డెలివరీలు కూడా జరగలేదని, నవజాత శిశువుల ఐసీయులోనూ, వార్డులోనూ ఏ శిశువు కనిపించకుండా పోయినట్లుగా ఏ విధమైన ఫిర్యాదు అందలేదన్నారు.




### బయట నుండి కుక్కలు తెచ్చినట్టు వెల్లడి

ఈ మృత శిశువు ఎంజీఎం చికిత్స నిమిత్తం వచ్చిన శిశువు కాదని నిర్ధారించుకున్నట్టుగా తెలిపారు. బయట ప్రదేశం నుండి కుక్కలు నోట కరుచుకొని వచ్చి ఉండవచ్చని భావిస్తున్నామని ఆయన వెల్లడించారు. సామాజిక మాధ్యమాలలో, మీడియాలో వస్తున్న వార్తలలో ఎంజీఎం ఆసుపత్రికి ఈ ఘటనను ఆపాదించకూడదని విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు.

# దేశమంతా విస్తారంగా వానలు

న్యూఢిల్లీ: దేశంలో రుతుపవనాలు మరింత చురుగ్గా కదులుతున్నాయి. ఉత్తర , దక్షిణ , తూర్పు , పశ్చిమ భారత్‌లో అన్ని చోట్ల రుతుపవనాలు విస్తరించాయి. ఉత్తరాఖండ్‌లో వరదల విలయం కొనసాగుతోంది. జమ్ముకశ్మీర్‌లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. రాజోరి జిల్లాల్లో వరదల కారణంగా అపారనష్టం జరిగింది. కొండచరియలు విరిగిపడడంతో రహదారులు ధ్వంసమయ్యాయి. రాజోరిలో చాలా గ్రామాల్లో కుంభవృష్టి కురుస్తోంది. రోడ్లు ధ్వంసం కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

సహాయక చర్యలను అధికారులు వేగవంతం చేశారు. ఆర్మీ కూడా సహాయక చర్యల్లో పాల్గొంటోంది. రాజోరిలో చాలా వాహనాలు బురదవరదలో చిక్కుకున్నాయి. కొన్ని వాహనాలు వరదనీటిలో కొట్టుకుపోయాయి.ఉత్తరాఖండ్ కూడా వరదల విలయం నుంచి కోలుకోవడం లేదు. హరిద్వార్‌లో గంగానది ఉప్పొంగి ప్రవహిస్తోంది. కొండచరియలు విరిగిపడడంతో వందలాది గ్రామాల్లో రోడ్డు ధ్వంసమయ్యాయి. భారీ వృక్షాలు నేలమట్టమయ్యాయి. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. 10 జిల్లాల్లో రానున్న 24 గంటల్లో అతి భారీవర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హైఅలర్ట్ జారీ చేసింది.వారణాసిలో కూడా గంగా ప్రవాహం మరింత పెరిగింది. నమోఘాట్‌తో పాటు చాలా ఘాట్లు వరదనీటిలో మునిగిపోయాయి. ప్రజలు అప్రమత్తంగ ఉండాలని అధికారులు సూచించారు. తమిళనాడులో కూడా భారీవర్షాలు కురుస్తున్నాయి. కోయంబత్తూరు జిల్లా లోని అలియార్ డ్యాం ఆరోసారి నిండడంతో రైతుల నీటి కష్టాలు తీరాయి. దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎగువన కర్నాటకలో కూడా భారీవర్షాలు కురియడంతో డ్యాం లోకి నిరంతరం వరదప్రవాహం కొనసాగుతోంది.కర్నాటక లోని యాద్గిర్‌లో కుండపోత కురిసింది. ఇళ్ల లోకి వరదనీరు ప్రవేశించడంతో జనం లబోదిబోమంటున్నారు. వందల ఎకరాల్లో పంటనష్టం జరిగింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.అసోంలో వరుణుడి ప్రతాపం కొనసాగుతోంది . గౌహతిలో భారీవర్షాల కారణంగా జనజీవితం స్తంభించింది. రోడ్లన్నీ జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలి

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ డిమాండ్ ఉన్న రాష్ట్రాలు అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రధాని మోడీని కోరినట్లు మందకృష్ణ మాదిగ తెలిపారు.నవంబర్ 11న హైదరాబాద్ లో జరిగిన విశ్వరూప సభకు హాజరయిన మోడీ అప్పుడే తమ ఉద్యమానికి మద్దతు పలికినట్లు చెప్పారు. సుప్రీం కోర్టులో ఈ జడ్జిమెంట్ రావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం ఉందని... మోడీ, అమిత్ షా, కిషన్ రెడ్డిలకు ధన్యావాదాలు తెలిపానన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు రాష్ట్రాలు ముందుకు రాకపోతే, సుప్రీం కోర్టు తీర్పును ఉల్లంఘించినట్లు అవుతుందని కేంద్రం రాష్ట్రాలకు మార్గదర్శకాలను జారీ చేసేందుకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

# బీజేపీతో తాడో పేడోనా.....?

న్యూఢిల్లీ: బిజెపి హై కమాండ్ తో జగన్ తాడోపేడోకు సిద్ధమయ్యారా? ఇక లాభం లేదని ఆ నిర్ణయానికి వచ్చారా? ఇండియా కూటమితో చేతులు కలపాలని చూస్తున్నారా? అందుకే పార్లమెంట్లో బిజెపి ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకించారు? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ సార్వత్రిక ఎన్నికల ముందు వరకు బిజెపితో వైసిపి చెట్టాపట్టాలు వేసుకొని తిరిగింది. గత ఐదు సంవత్సరాలుగా బిజెపికి వైసిపి ఎనలేని సహకారం అందించింది. అవసరం ఉన్నా లేకున్నా కేంద్రం ప్రవేశపెట్టి బిల్లులకు మద్దతు తెలిపింది. ఏనాడు మారు మాట్లాడలేదు. అదే సమయంలో ఏపీలో ఉన్న రాజకీయ పరిస్థితులకు తగ్గట్టు కేంద్రం వైసీపీకి సాయం అందించేది. కానీ ఎన్నికల వ్యూహంలో భాగంగా టిడిపి తో జతకట్టింది బిజెపి. రాష్ట్రంలో టిడిపి కూటమిలో , కేంద్రంలో ఎన్డీఏలో పరస్పరం అధికారం పంచుకోవడంతో.. బిజెపి సైతం వైసీపీని దూరం పెట్టాల్సి వచ్చింది. అటు వైసీపీ సైతం ఏదో నిర్ణయం తీసుకోక అనివార్య పరిస్థితి. కేంద్రంలో కీలకంగా ఉన్న టిడిపి మాట కంటే.. తమను పరిగణలోకి తీసుకునే అవకాశం లేదని జగన్ ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే మొన్న ఇండియా కూటమి పార్టీలను సమీకరిస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేశారు. కాంగ్రెస్ మినహాయించి ఇండియా కూటమి పార్టీలన్నీ మద్దతు తెలిపాయి. జాతీయస్థాయిలో మారిన రాజకీయ పరిస్థితులు, ఏపీలో పార్టీ ఉనికికి జగన్ ఇండియా కోటమి వైపు అడుగులు వేయని పరిస్థితి ఏర్పడింది. ఎన్డీఏ ప్రభుత్వ సుస్థిరతకు తెలుగుదేశం పార్టీ కీలకం. ఆ పార్టీ గెలిచిన 16 పార్లమెంటు స్థానాలు ఎన్డీఏ కు అవసరం. అదే సమయంలో రాజ్యసభలో బిజెపి బలం తాత్కాలికంగా తగ్గింది. వైసిపి పదకొండు మంది రాజ్యసభ సభ్యుల అవసరం ఏర్పడింది. అయితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికలతో బి జె డి బలం కూడా దూరమైంది. ఆ పార్టీకి 9 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఒడిస్సా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేడిని విభేదించి ఒంటరిగా పోటీ చేసిన బిజెపి అధికారంలోకి వచ్చింది. అయితే తనను మోసం చేసి బిజెపి అధికారంలోకి వచ్చిందని బిజెడి కోపంగా ఉంది. అందుకే ఆ పార్టీ సైతం బిజెపికి దూరమైంది. వైసీపీ సైతం యూటర్న్ తీసుకోవడంతో ఎన్డీఏ ప్రభుత్వానికి చుక్కెదురు అయింది. రాజ్యసభలో బిజెపి మెజారిటీకి 12 ఎంపీ స్థానాలు దూరంగా ఉండడంతో కీలక బిల్లులకు మోక్షం కలగడం లేదు. మరో రెండు రాష్ట్రాల్లో ఎన్నికల సందర్భంగా రాజకీయ ప్రయోజనం కోసం.. బిజెపి వాక్ఫ్ చట్టాన్ని సవరించాలని ప్రయత్నిస్తోంది. అందుకు సంబంధించి బిల్లును రాజ్యసభలో పెట్టింది. అంతకంటే ముందు లోక్సభలో ఆ బిల్లుకు ఆమోదం లభించింది. అయితే ఇప్పటివరకు ఎన్డీఏకు సహకరించిన వైసిపి, బిజెడి వ్యతిరేకించాయి. అయితే లోక్ సభలో సంపూర్ణ బలం ఉండడంతో ఆ బిల్లు నెగ్గ కలిగింది. ఆ రెండు పార్టీలు వ్యతిరేకించడంతో కేంద్రానికి చుక్కెదురు అయ్యింది. అయితే ఈ పరిణామంతో జగన్ ఒక స్థిర నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు పార్లమెంట్లో ఏపీ విషయంలో వైసీపీకి ఇండియా కూటమి పార్టీలు అండగా నిలుస్తున్నాయి. ఏపీలో అధికార కూటమితో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయంటూ ఇండియా కూటమిక్ పార్టీల ఎంపీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులు చూస్తుంటే జగన్ ఇండియా కూటమిలోకి వెళ్లడం దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. అయితే వైసిపి వ్యవహార శైలి పై అనుమానం వచ్చిన కేంద్ర ప్రభుత్వం ముందస్తు వ్యూహం పన్నింది. ఆ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది. మరి కొద్ది రోజుల్లో రాజ్యసభ ఎన్నికలు జరగనుండడం.. బిజెపి బలం పెరగనుండడంతో ఈ నిర్ణయానికి వచ్చింది. అంతవరకు బిల్లు జాప్యానికి నిర్ణయం తీసుకుంది. వైసిపి ఒక నిర్ణయానికి రాగా.. బిజెపి సైతం వైసీపీ విషయంలో సీరియస్ గా ఆలోచన చేయడం ప్రారంభించింది.

# ఉద్యమాలతోనే రైతు సమస్యలు పరిష్కారం

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్**
**- విత్తనోత్పత్తి రైతు సంఘం రాష్ట్ర సదస్సు**
**- నూతన కమిటీ ఎన్నిక**




జమ్మికుంట: ఐక్య ఉద్యమాలు, పోరాటాల ద్వారానే రైతు సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విత్తన రైతుల సంఘం రాష్ట్ర సదస్సులో గురువారం ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ.. దేశంలో రైతు ఆత్మహత్యలు ప్రతి ఏటా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న మోడీ ప్రభుత్వం అందుకు అనుగుణంగా బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తగిన నిధులు కేటాయించడం లేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం మూలంగా పెట్టుబడులు కూడా రావడం లేదని చెప్పారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తే రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు. కానీ కార్పొరేట్, బహుళజాతి కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వ్యవసాయం రైతుకు లాభసాటి అయ్యే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధివిధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. విత్తనోత్పత్తి రైతుల సంఘం నూతన కమిటీ రాష్ట్రవ్యాప్తంగా విత్తన రైతుల సమస్యలను అధ్యయనం చేసి, రైతులను ఐక్యం చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు.

సదస్సు తీర్మానాలు :

- పంట నష్టపోయిన రైతులకు విత్తన కంపెనీలే నష్టపరిహారం చెల్లించాలి.
- ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదు కోవాలని, ప్రతి రైతు కుటుంబానికీ ఉద్యోగం, రూ.20లక్షల పరిహారం చెల్లించాలి.
- రైతులతో కంపెనీ ఉత్పత్తి ఒప్పందం చేసుకున్నప్పుడు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ద్వారా డిపాజిట్ చేయాలి.
- విత్తన ఉత్పత్తి భూమిలో పనిచేయడం వల్ల చర్మవ్యాధులు, క్యాన్సర్, గుండె జబ్బులు వస్తున్నాయి.. అందువల్ల రైతులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.
- సమగ్రమైన రైతు రక్షణ చట్టం చేయాలి.
- రైతుల నుంచి సేకరించే విత్తనాలకు శాస్త్రీయంగా ధర నిర్ణయించి అమలు చేయాలి.
- నకిలీ విత్తనాలను అరికట్టాలి. అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- విత్తన రైతుకు సాంకేతిక సలహాలు, వడ్డీ లేని రుణ సౌకర్యం కంపెనీలు కల్పించాలి.
- ప్రకతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాలకు కంపెనీలే బాధ్యత వహించి, విత్తన రైతులకు పంటల బీమా, రైతు బీమా ప్రీమియం చెల్లించాలి.
- శాస్త్రవేత్తలతో విత్తన రైతులకు శిక్షణ ఇప్పించాలి. మార్కెట్ కమిటీల ద్వారా విత్తనోత్పత్తి రైతులకు సలహాలు, సూచనలు, విత్తన నిల్వ సౌకర్యం కల్పించాలి.

ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు మిల్కూరి వాసుదేవరెడ్డి, నాయకులు శీలం అశోక్, గుండేటి వాసుదేవ్, కాగిత లింగారెడ్డి, బి.రాజు, అశోక్‌రెడ్డి, రాజిరెడ్డి, యుగంధర్, మల్లయ్య, తిరుపతి, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నసాగర్ పంప్‌హౌస్ నుంచి.. నీటి పంపింగ్ ప్రారంభం

**- వివరాలు వెల్లడించిన డీఈఈ చెన్ను శ్రీనివాస్**



తొగుట: మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లోకి నీటి పంపింగ్ ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని డీఈఈ చెన్ను శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సీజన్ పంపింగ్ ప్రారంభానికి ముందు మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో 8.543 టీఎంసీల నీరు ఉందన్నారు. ఈ పంపింగ్‌లో ప్రస్తుతం ఆమోదించబడిన షెడ్యూల్ ప్రకారం 4 పంపులను నడపడానికి ప్రతిపాదించామని తెలిపారు. 4 పంపుల ద్వారా మొత్తం 5200 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేస్తామని, మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లోకి రోజుకు 0.45 టీఎంసీల (శతకోటి ఘనపుటడుగులు) చొప్పున నీటిని లిఫ్టింగ్ చేస్తామన్నారు. తదనంతరం ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు 2 పంపులను నడపడానికి ప్రతిపాదించినట్టు చెప్పారు. 2 పంపుల ద్వారా మొత్తం 2600 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేస్తామని చెప్పారు. మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లోకి రోజుకు 0.225 టీఎంసీల చొప్పున నీటిని లిఫ్టింగ్ చేస్తామని వివరించారు. 2020లో మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో మొట్ట మొదటిసారిగా పంపింగ్ ప్రారంభించామని, ఈ నాలుగేండ్లలో ఇప్పటివరకు మొత్తం 41.35 టీఎంసీల నీటిని ఎత్తిపోసినట్టు తెలిపారు. 12వ ప్యాకేజీలో భాగమైన ఒక్క దుబ్బాక కాలువ ద్వారానే నాలుగేండ్లలో 7.45 టీఎంసీల నీటిని గొలుసుకట్టు చెరువుల ద్వారా ప్రతి ఏడాది 95 ట్యాంకులు, చెక్ డ్యామ్‌లు నింపినట్టు తెలిపారు. దుబ్బాక ప్రధాన కాలువ 46.675 కి.మీ పొడవుతో 16 డిస్ట్రిబ్యూటరీల నెట్‌వర్క్‌ను కలిగి ఉందని, వీటి మొత్తం పొడవు 103 కి.మీ ఉందని తెలిపారు. ఈ 12వ ప్యాకేజీ కింద దుబ్బాక, సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాలున్నాయన్నారు. ఈ నియోజకవర్గాల్లో 1,25,000 ఎకరాల ఆయకట్టుకు నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళిక రూపొందించారని తెలిపారు.

# మరో ఆరో నెలలు అంతరిక్షంలోనేనా...

న్యూయార్క్: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వరుసగా మూడోసారి వెళ్లి రికార్డు సృష్టించింది. భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ గతంలో రెండుసార్లు ఆమె ఐఎస్‌ఎస్‌లోకి వెళ్లి వచ్చారు. ఎక్కువ సేపు అంత రిక్షంలో వాక్ చేసిన మహిళగా కూడా సునీతా విలియమ్స్ రికార్డు సృష్టించారు. తాజాగా ఆమె జూన్ 6వ తేదీన మూడో విడత అంతరిక్షంలోకి వెళ్లారు. మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌తో కలిసి వెళ్లారు. బోయింగ్ సంస్థ తయారు చేసిన స్టార్‌లైనర్ వ్యోమ నౌకలో వెళ్లారు. ఈ స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యల కారణంగా రెండు సార్లు కౌంట్‌డౌన్ నిలిపివేసింది నాసా. మూడోసారి జూన్ 6న స్టార్‌లైనర్‌లో ఇద్దరు వ్యోమగాములు ఐఎస్‌ఎస్‌కు బయల్దేరారు. ఐఎస్‌ఎస్‌కు చేరుకోకముందే.. స్టార్‌లైనర్‌లో నుంచి హీలియం లీక్ అవుతున్నట్లు నాసా గుర్తించింది. అయితే ఇద్దరూ క్షేమంగా గమ్యం చేరారు. 15 రోజుల్లో అంటే జూన్ 14న వారు తిరిగి భూమికి రావాల్సి ఉంది. కానీ స్టార్‌లైనర్‌కు చేపట్టిన మరమ్మతులు ఫలించడం లేదు. దీంతో ఇప్పటికీ వారు ఐఎస్‌ఎస్‌లోనే ఉన్నారు. సాంకేతిక కారణాలతో మరికొన్ని రోజులు అక్కడే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. మరో ఆరు నెలలు అంటే వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు ఆమె అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నాసా తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. ఐఎస్‌ఎస్‌లో చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌పై రాకపై కీలక అప్‌డేట్ ఇచ్చింది. 'బోయింగ్ స్టారైనర్ తిరిగి భూమ్మీద ల్యాండ్ అయ్యేందుకు సురక్షితంగా లేకపోతే.. వ్యోమగాములను తీసుకొచ్చేందుకు ఎంచుకున్న ఆప్షన్లలో ఒకటి 2025 ఫిబ్రవరిలో ఉంది. అది కూడా స్పేక్స్ ఎక్స్ క్రూ డ్రాగన్ వ్యోమనౌకతో..' అని నాసా పేర్కొంది. దీన్నిబట్టి చూస్తుంటే సునీత, విల్మోర్ మరో ఆరు నెలల పాటు ఐఎస్‌ఎస్‌లోనే ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. వారిని తీసుకొచ్చేందుకు నాసా అన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. స్పేక్స్ క్రూ?9 మిషన్‌లో భాగంగా ఇద్దరు వ్యోమగాములతో క్రూ డ్రాగన్ను పంపించే అవకాశాలున్నాయి. ఈ ఏడాది సెప్టెంబరులో ఈ ప్రయోగం ఉండొచ్చని సమాచారం. ఈ వ్యోమనౌకతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో సునీత, విల్మోర్‌ను భూమ్మీదకు తీసుకురావాలని నాసా భావిస్తున్నట్లు సమాచారం. ఇక ఇద్దరినీ స్టార్‌లైనర్‌లో తీసుకురావాలా? లేదా క్రూ డ్రాగన్‌ను ఉపయోగించాలా? అన్నదానిపై వచ్చే వారం నాసా నిర్ణయం తీసుకోనున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. వ్యోమగాములు అంతరిక్ష కేంద్రంలో సురక్షితంగానే ఉన్నారని, వారికి కావాల్సిన సౌకర్యాలు ఉన్నాయని నాసా తెలిపింది. అయితే, ఇలా ఎక్కువ రోజులు అంతరిక్ష కేంద్రంలో ఉంటే వీరికి అనారోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే సునీతా విలియమ్స్ అంతరిక్షంలోకి వెళ్లడం ఇది మూడోసారి గతంలో 2006లో, 2012లో ఆమె అంతరిక్ష యాత్ర చేశారు. మొత్తం 50 గంటల 40 నిమిషాల పాటు స్పేస్‌వాక్ కూడా చేశారు. 322 రోజుల పాటు అంతరిక్షంలో గడిపారు. ఐఎస్‌ఎస్‌లో ఓసారి మారథాన్ కూడా చేశారు. ఈసారి అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లగానే ఆమె ఆనందంతో డ్యాన్స్ చేసిన వీడియో వైరల్ అయ్యింది. కానీ, తిరిగి భూమికి రావడమే క్లిష్టంగా మారింది.

# వంద శాతం హాస్టల్ మాకే కేటాయించాలి

**- నిజాం కళాశాల డిగ్రీ విద్యార్థినుల డిమాండ్**
**- వంటావార్పు చేపట్టి నిరసన**
**- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హామీతో తాత్కాలికంగా ఆందోళన విరమణ**
**- తామెక్కడికెళ్లాలని పీజీ విద్యార్థినుల ప్రశ్న**
**- ఓయూలోనే హాస్టల్ భవనంకోసం వీసీతో మాట్లాడతానన్న ఎమ్మెల్సీ**



హిమాయత్ నగర్: హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీలో డిగ్రీ విద్యార్థినుల కోసం నిర్మించిన హాస్టల్‌ను 100 శాతం తమకే కేటాయించాలని వారు చేపట్టిన ఆందోళన కార్యక్రమం ఆరో రోజు కొనసాగింది. గురువారం విద్యార్థినులు వంటావార్పు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హామీ మేరకు విద్యార్థినులు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.

విద్యార్థినుల ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో నిజాం కళాశాలకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వచ్చి వైస్-ప్రిన్సిపాల్, ఇతర అధికారులతో చర్చలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ వరకు పీజీ విద్యార్థుల అకడమిక్ ఇయర్ పూర్తవుతుందని, ఆ తరువాత పీజీ విద్యార్థినులను పంపించి హాస్టల్‌లో 100 శాతం డిగ్రీ విద్యార్థినులకే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రెండ్రోజుల్లో అధికారికంగా సర్క్యులర్ వస్తుందని తెలిపారు. విదేశాల్లో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు తాను ఇక్కడకు వచ్చినట్టు చెప్పారు. గత ప్రభుత్వం విద్యపై నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థులకు ఈ సమస్యలు వచ్చాయన్నారు. ఈ హాస్టల్‌లో ప్రస్తుతం 300 మంది విదార్థులకు మాత్రమే వసతి సౌకర్యం ఉందని, కానీ 400 మందికి వసతి కల్పించాలంటే మరొక అంతస్తు యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తామన్నారు. విద్యార్థినులకు ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దాంతో డిగ్రీ విద్యార్థినులు ఆందోళనను విరమించారు.

ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు మాట్లాడుతూ.. సోమవారంలోగా డిగ్రీ విద్యార్థినులకే హాస్టల్‌లో 100 శాతం వసతి సౌకర్యం కల్పిస్తూ సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తిరిగి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

# ప్రజా రవాణా పెంచాలి

**- బస్సుల కొనుగోలుకు వెంటనే బడ్జెట్ కేటాయించాలి**
**- మెట్రో రైలు బోగీలు, ఎంఎంటీఎస్ రైళ్ల ట్రిప్పుల పెంచాలి , సమయపాలన పాటించాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**
**- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బస్‌భవన్ ఎదుట ధర్నా**
**- ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌కు వినతిపత్రం**




సిటీ: "ప్రజా రవాణా పెరిగితేనే హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలకు కీలకమైన పరిష్కారం లభిస్తుంది.. రోడ్ల వెడల్పు, ఫ్లైఓవర్లు ఎన్ని నిర్మించినా ప్రజా రవాణా పెరగడమే ముఖ్యం.." అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు అన్నారు. హైదరాబాద్ నగరంలో ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తూ.. సీపీఐ(ఎం) నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్‌భవన్ ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో వారు ప్రసంగించారు. మహాలక్ష్మి స్కీం ప్రకటించిన తర్వాత ఎక్కువ మంది మహిళలు సొంత వాహనాలను వదిలేసి బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని, ఇది స్వాగతించాల్సిన పరిణామమని అన్నారు. అయితే, పెరిగిన ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు పెంచడం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. నగరంలో ఆర్టీసీ బస్సుల సంఖ్యను రెట్టింపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన బస్సులను కొనుగోలు చేయాలని, అందుకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా రవాణాకు ప్రాధాన్యతని వ్వాల్సిన అవసరం ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. అలాగే మెట్రో రైలు బోగీలను మూడు నుంచి ఆరుకు పెంచాలని, ఆ మేరకు మెట్రో అధికారులకు ప్రభుత్వం సూచన చేయాలని అన్నారు. ఎంఎంటీఎస్ లోకల్ రైళ్లను పెంచడంతోపాటు సమయపా లన పాటించేటట్టు చూడటం ద్వారా ప్రజార వాణాను పెంచవచ్చన్నారు. గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.శ్రీనివాస రావు, ఎం.మహేందర్, ఎం.దశరథ్, కె.నాగలక్ష్మి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర కమిటీ సభ్యులు, వివిధ జోన్‌ల కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నా అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి నాయకత్వంలో నగర కమిటీ ప్రతినిధుల బృందం ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ని కలిసి నగర వ్యాప్తంగా ప్రజల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన మెమోరాండం సమర్పించారు. సిటీ బస్సులు పెరగాల్సిన అవసరం ఉందని, ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని వీసీ సజ్జనార్ చెప్పారు.

# ప్రయివేటు స్కూళ్లు రెండోశనివారం సెలవివ్వాలి

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లు రెండో శనివారం సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ ప్రయివేటు టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్యను హైదరాబాద్‌లో టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ విజరుకుమార్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జె రమేష్, నాయకులు సాయికిరణ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లు రెండో శనివారం సెలవు ఇవ్వడం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలన్నీ ప్రభుత్వ నిబంధనలను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థులను వాటిలో చేర్చుకోవద్దని పేర్కొన్నారు. వాటిలో ఉపాధ్యాయులు విరామం లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు. జవాబు పత్రాల మూల్యాంకనం, ఇతర పనులు ఇంటివద్ద కూడా చేస్తారని పేర్కొన్నారు. అధిక సిలబస్, హోం వర్క్‌తో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండో శనివారం సెలవును ప్రకటించాలని కోరారు.

# విద్యుత్ ఘాతంతో యువ రైతు మృతి

మల్హార్‌రావు: ఇంట్లో నీళ్లకోసం పంపు వేస్తున్న క్రమంలో విద్యుత్ ప్రవాహం జరిగి చెలిమెల్ల వెంకట్ రెడ్డి అనే యువరైతు మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి మండలంలోని కొయ్యూరు గ్రామంలో చేటుసుకుంది. వివరాల్లోకి వెళితే, తన ఇంట్లోని విద్యుత్ మోటార్ కీ సంబందించిన స్టాటర్ లోని విద్యుత్ తీగలు బయటకి వచ్చి ఉన్నాయి, అది గమనించకుంట దానిని తెరిచే ప్రయత్నం చేయగా విద్యుత్ ఘాతం జరిగి వ్యక్తి మరణించడం జరిగింది. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు

# బీజేపీ, బీఆర్ఎస్ విలీనం సాధ్యమేనా..?

హైదరాబాద్, ఆగస్టు 10 : తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య విలీన చర్చలు జరుగుతున్నాయని డీల్ ఫైనల్ అయిపోయిందని విస్తృత ప్రచారం ప్రారంభమయింది. గత నాలుగుదు నెలలుగా ఈ తరహా ప్రచారం అంతర్గతంగా సాగుతోంది.కానీ ఎవరూ స్పందించలేదు. ఇప్పుడు ప్రచారం మరింత ఊపందుకుంది. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఖండించారు. ఓ ట్వీట్ ద్వారా వీలైనంత బలంగా విలీనం ప్రచారం కుట్ర పూరిత ప్రచారం అన్నారు కానీ.. ఆ వాదనలో బలం ఉందని రాజకీయవర్గాలు భావించడం లేదు. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకే ఎక్కువ మంది విలీన చర్చలు నిజమేనని అనుకుంటున్నారు.గత నెలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీకి వెళ్లారు. కొన్ని కీలక సమావేశాలు ఉన్నప్పటికీ వారు ఢిల్లీలో మకాం వేశారు. దాదాపుగా వారం రోజుల పాటు ఢిల్లీలో ఉన్నారు. ఎవరితో సమావేశమయ్యారో ఎవరికీ తెలియదు. వారు కూడా చెప్పలేదు. వీరి ఢిల్లీ టూర్‌పై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు వేసింది. రేవంత్ రెడ్డి అయితే పార్టీని తాకట్టు పెట్టడానికి వెళ్లారని విమర్శించారు. బీజేపీ నేతల కోసం పడిగాపులు పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు గుప్పించారు. అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇప్పుడు తాజాగా మరోసారి కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీకి వెళ్లారు. ఒక్క రోజు కొంత సేపు కవితతో తీహార్ జైల్లో ములాఖత్ అయ్యారు. మిగిలిన రోజుల్లో ఏం చేస్తున్నారో .. ఎవరితో సమావేశం అవుతున్నారో స్పష్టత లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయించేందుకు న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లుగా ఓ సారి ఫోటో రిలీజ్ చేశారు. అందు కోసం రోజుల తరబడి అక్కడ ఉండాల్సిన అవసరం లేదు. వీరు బీజేపీ పెద్దలతో రహస్యంగా విలీన ప్రతిపాదనపై చర్చలు జరుపుతున్నారన్న బలమైన సమాచారం బయటకు రావడంతో కొంత మంది నేరుగా ఈ విషయాన్ని ప్రచారం చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి విలీనం చర్చలు జరగకపోతే.. ఈ విషయాన్ని ఖండించడానికి రెండు పార్టీలు ఎందుకు తటపటాయిస్తున్నాయన్నది రాజకీయ వర్గాల నుంచి వస్తున్న మొదటి ప్రశ్న. నిర్మోహమాటంగా ఖండించడానికి బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్ధంగా లేరు.కీలక నేతలు ప్రతి రోజూ తెలంగాణ భవన్ లో ప్రెస్మీట్లు పెడుతున్నారు కానీ.. బీజేపీతో పొత్తు లేదా విలీనం అంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించడానికి నిరాకరిస్తున్నారు. కేటీఆర్ కూడా ఓ ట్వీట్ పెట్టారు కానీ.. బీజేపీతో ఎలాంటి సంబంధాలు ఉండవని చెప్పడం లేదు. తెలంగాణ కోసం



పోరాడతామని చెబుతున్నారు. అది బీఆర్ఎస్ పార్టీ ద్వారానేనా అన్నదానిపై బెనిఫిట్ ఆఫ్ డౌట్ అన్నట్లుగా స్పందిస్తున్నారు. బీఆర్ఎస్ మత్రమే కాదు..అసలు బీజేపీ కూడా స్పందించడం లేదు. బీజేపీ నేతలు స్పందించినా కాస్త క్లారిటీ ఉండేది. కానీ స్పందించడానికి వారు కూడా వెనుకడుగు వేస్తున్నారు. అంటే నిప్పు లేనిదే పొగ రాదన్నట్లుగా ఢిల్లీలో ఏదో జరుగుతోందని సులువుగా అర్థమైపోతుంది. స్వయంగా మజ్లిస్ పార్టీ చీఫ్ అసుద్దన్ కూడా ఈ అంశంపై బీఆర్ఎస్‌ను ప్రశ్నించినా స్పందన లేదు. నిజానికి బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పొత్తు లేదా విలీనం అంశంపై చాలా కాలంగా చర్చలు జరుగుతున్నాయని బీఆర్ఎస్సే నేరుగా ప్రతిపాదన పెట్టినా.. తెలంగాణ బీజేపీ నేతల్లో ఏకాభిప్రాయం లేకపోవడం వల్లనే డీల్ ఆలస్యమవుతోందని ఢిల్లీ వర్గాలు గట్టిగా చెబుతన్నాయి. బీఆర్ఎస్‌తో తీవ్రంగా పోరాడిన ముగ్గురు ఎంపీలు ఆపార్టీతో ఎలాంటి సంబంధాలు పెట్టుకున్నా సరే అది బీజేపీకి నష్టం చేస్తుందని గట్టిగా వాదిస్తున్నారని అంటున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీకి ఉన్న క్యాడర్ బలం..బీజేపీకి కలసి వస్తుందని.. కింది స్థాయి వరకూ పార్టీ నిర్మాణం ఏర్పడుతుందని ఇతర సీనియర్ నేతలు పాజిటివ్‌గా స్పందిస్తున్నారని అంటున్నారు.ఈ కారణంగానే చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడిందని వ్యతిరేకించే వారిని సముదాయించి అధికారిక ప్రకటన చేస్తారని చెబుతున్నారు. అయితే బీఆర్ఎస్ క్యాడర్ మాత్రం.. అలాంటి పరిస్థితి రాదని.. కేసీఆర్ తన పార్టీని ఇతర పార్టీల్లో కలిపేంత నిర్ణయం తీసుకోరని అనుకుంటున్నారు. భారత రాష్ట్ర సమితిని కేసీఆర్ ఓ రకంగా శూన్యం నుంచి పుట్టించారు. పిడికెడు మందితో ప్రస్థానం ప్రారంభిం చారు. అలాంటి పార్టీని ఆయన దేశంలోనే ప్రముఖ ప్రాంతీయ పార్టీగా మార్చారు. మరి ఇప్పుడు ఒక్క ఓటమికే ఆయన తన పార్టీని బీజేపీలో విలీనం చేస్తారా ? అని ఆలోచిస్తే.. చాన్సే ఉ ండదని ఎవరికైనా అర్థమవు తుంది. ప్రధాన ప్రతిపక్షంలో ఉంది బీఆర్ఎస్ పార్టీనే. దాదాపు39 శాతం ఓట్ షేర్ సాధించింది అసెంబ్లీ ఎన్నికల్లో. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తే కచ్చితంగా 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ దే అధికారం. అదే సమయంలో బీఆర్ఎస్‌కు నాయకత్వ సమస్య లేదు. కేసీఆర్ మళ్లీ మైక్ పట్టి..రోడ్లపైకి వస్తే ఆయన క్రేజ్ ఆయనదే. ఇంకో 10 పదేళ్లు ఆయన యాక్టీవ్ పాలిటిక్స్ ఉండగలరు. నీ భవిష్యత్ లీడర్లు గా ఒకరు కాదు ఇద్దరు కనిపిస్తున్నారు. హరిశ్ రావు, కేటీఆర్ లు ఆల్ రెడీ ప్రూవెన్ లీడర్స్. కేసులు.. ఆర్థిక పరిస్థితి ఇలా ఏం చూసినా బీఆర్ఎస్ పార్టీని విలీనం చేయడం అనే సమస్యే ఉండదని బీఆర్ఎస్ క్యాడర్ గట్టి నమ్మకం.ఓ వైపు క్యాడర్.. మరో వైపు పార్టీ భవిష్యత్ మధ్య బీఆర్ఎస్ అగ్రనాయకత్వం ఊగిసలాడుతోంది. ఏ నిర్ణయం తీసుకున్నా తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు ఖాయమని అనుకోవచ్చు

## కవితకు వచ్చే వారం బెయిల్ ?



హైదరాబాద్, ఆగస్టు 10: ఢిల్లీ లిక్కర్ కేసులో తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితకు వచ్చే వారం బెయిల్ వస్తుందని ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెబుతున్నారు. ఇప్పటికే బెయిల్ ప్రాసెస్ నడుస్తోందన్నని తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ చెప్పారు. కవిత జైల్లో 11కిలోల బరువు తగ్గారని, కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నాయన్నారు. జైల్లో కవితకు బీపీ వచ్చింది... రోజుకు రెండు ట్యాబ్లెట్స్ వేసుకోవాల్సి వస్తుంది, జైలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు 11వేల మంది ఖైదీలు ఉండాల్సిన ఆ జైల్లో ఏకంగా 30వేల మందిని ఉంచారని కేటీఆర్ చిట్ చాట్ లో తెలిపారు. జైల్లో కవిత చాలా ఇబ్బంది పడుతున్నారు... కానీ జైలుకు వెళ్లి వచ్చిన వారు భవిష్యత్ లో పెద్ద లీడర్లు అయిన ప్రచారం కూడా ఉందని ఆయన గుర్తు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితను మార్చి పదిహేనో తేదీన ఈడీ అధికారులు హైదరాబాద్‌లో అరెస్టు చేసి ఢిల్లీకి తీసుకెళ్లారు. అప్పట్నుంచి ఆమె జైల్లోనే ఉన్నారు. బెయిల్ కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలితం ఇవ్వడం లేదు. రెండు రోజుల కిందట చార్జిషీట్‌లో తప్పులు ఉన్నందున తనకు డీఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని వేసిన పిటిషన్ ను కూడా ఉపసంహరించుకున్నారు. రెగ్యులర్ బెయిల్ పిటిషన్లపై విచారణ జరగాల్సి ఉంది. కేటీఆర్, హరీష్ రావు గత ఐదు రోజులుగా ఢిల్లీలోనే మకాం వేసి.. న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపి వచ్చారు.పదిహేడు నెలలుగా జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియాకు శుక్రవారమే సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. సీబీఐ దర్యాప్తు పూర్తయిందని చార్జిషీట్లు దాఖలు చేసినందున ఇక బెయిల్ కోసం నిందితులు దరఖాస్తులు చేసుకుంటే సానుకూల ఫలితం వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో సిసోడియాకు బెయిల్ రావడంతో. ఇతర నిందితుల్లోనూ ఆశలు చిగురించాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కూడా ఇంకా జైల్లోనే ఉన్నారు. ఆయనకు ఈడీ కేసులో బెయిల్ వచ్చింది కానీ... కానీ సీబీఐ కేసులో ఇంకా బెయిల్ రావాల్సి ఉంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సీబీఐతో పాటు ఈడీ కూడా కేసులు నమోదు చేయడంతో అరెస్టయిన వారికి బెయిల్ రావడంలో చాలా ఆలస్యం జరుగుతోంది. అప్రూవర్లుగా మారిన వారికి మాత్రమే ఇప్పటి వరకూ బెయిల్స్ వచ్చాయి. ఇప్పుడు నిందితులకు బెయిల్స్ వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

# ప్రాణకోటికి మొక్కలే జీవనాధారం

**--డి ఆర్ డి ఓ కిషన్**

**---మొక్కల పెంపకం ప్రతి పౌరుని బాధ్యత.**

**---వృక్ష సంపద వెలకట్టలేని ఆస్తి**

**-పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు ప్రజాప్రతినిధులు**

తాండూర్ : ప్రాణకోటికి మొక్కలే జీవనాధారం గనుక ప్రాణవాయువులనిచ్చే మొక్కలను పెంచుకుందామని డిఆర్డిఓ కిషన్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిఆర్డీఓ అనంతరం వారు మాట్లాడుతూ గతంలో పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవి, చల్లని నీడను ఇచ్చే చెట్లు ఇప్పుడు కనిపించటం లేదన్నారు. భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలి అంటే ఇప్పుడు నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అశోక చక్రవర్తి భవిష్యత్తు గురించి ఆలోచించి మొక్కలు నాటారన్నారు. అవే మొక్కలు రోడ్లకు ఇరువైపులా ఉన్నాయన్నారు. డిపార్టమెంట్ కాక ఇళ్ళలో కూడా మొక్కలు నాటే బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. గతంలో పందిర్లకు తీగలు మొక్కలు ఉండేవి?ఇప్పుడు చూద్దామన్న కనిపించటం లేదన్నారు.వాడ ఊరు బాగుండాలని లక్ష్యంతో అందరు మొక్కలు నాటాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు. ఊర్లలో కోతుల బెడద చాలా ఉందని తెలిపారు. అడవిలో దొరికే ఫలాలను కొతులకు అందేలా చూడాలని తెలిపారు.కాలుష్యం నివారణ చెయ్యాలన్న మొక్కలను పెంచటమే ఒకే ఒక్క మార్గమని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కను నాటాటమే లక్ష్యంగా భావించి మొక్కలు నాటి లక్ష్యన్ని చెరుకోవాలని తెలిపారు.మనిషి మనుగడ కలగాలి అంటే చెట్లను పెంచాలన్నారు. గతంలో పెద్దలు 100 సంవత్సరాలు బతికారు అంటే చెట్లే



కారణం అన్నారు. ప్రతి నిత్యం మనిషి జీవితంలో చెట్లతో అవసరం ఉంటుందన్నారు. జ్ఞానం పెంపోదించుకోవాలన్న పచ్చని చెట్ల కిందకు వెళితే ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. చెట్లను నరకటం మహ పాపం అన్నారు. చెట్లను పెంచాలనే ఉద్దేశ్యంతో అవగాహన కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి ఐదు నుండి పది మొక్కలు పెంచితే వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. అంతకుముందు అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సుమారు 300 వరకు మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంపీవో అనిల్ కుమార్, ఆర్ఐ అంజన్ కుమార్, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ సుమన చైతన్య, ఏపీఎం పుమానాయక్, ఏపీవోనందకుమార్,పంచాయితీ కార్యదర్శి దివాకర్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, మాజీ జెడ్పిటిసి సాలిగామబానయ్య,తాండూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ఈసా,మాజీ ఎంపీటీసీలు సిరంగి శంకర్, సూరం రవీందర్, మసాడి శ్రీదేవి,మాజీ కోఆప్షన్ రెహమత్ ఖాన్, తాండూర్ మండల్ ప్రజా ప్రతినిధులు గట్టు మురలీధర్,మహేందర్ రావు, దత్తాత్రేయ రావు,ఎల్క రామ చందర్,శంకర్ గౌడ్,మహమ్మద్ ఆబ్బాధ్, మాస వెంకట్ స్వామి,పేర్క రాజన్న,రమేష్ సాగర్, జావిద్, గౌస్, యువ నాయకులు చింటూ,అనిల్ కుమార్, నవీన్, ప్రవీణ్, విక్కీ, విష్ణు, శివకుమార్,పాఠశాల సిబ్బంది,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి: గురుకుల, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయపు మినీ కాన్ఫరెన్స్ హాల్లో సిపిఓ, ఎస్సి సంక్షేమ, గురుకుల , బిసి, మైనార్టీ, జ్యోతి బా పూలే, విద్యా, పంచాయితి రాజ్, విద్యుత్,మిషన్ భగీరథ, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ శాఖల వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పనకు మండల ప్రత్యేక అధికారులు, ఆయా శాఖల సంక్షేమ అధికారులు, ఎంపీడిఓలు, తహసీల్దార్లు, ప్రిన్సిపాల్స్ ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. గోడలు తడవడం విద్యుత్ ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, విద్యుత్ అధికారులు తనిఖీ నిర్వహించి విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. బుధవారం నిర్వహించిన సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. లో ఓల్టేజి విద్యుత్ సమస్య పరిష్కారానికి టు ఫేజ్ సరఫరా ఉన్న వసతి గృహాలకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలన్నారు.. మిషన్ భగీరథ ద్వారా ప్రతి గురుకుల, సంక్షేమ పాఠశాలలకు మంచినీరు సరఫరా చేయాలని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా ఆర్. ఓ ప్లాంట్ లను ఏర్పాటు చేయాలని, సోలార్ వాటర్ హీటర్లు, సోలార్ సిస్టమ్, గురుకుల పాఠశాలలో ప్రహారీ గోడ, భవనలాలులో లికేజీలు, కిచెన్ షెడ్, ఫెన్సింగ్,



గేట్లు, ఏర్పాటుకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.
సంక్షేమ హాస్టల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కిటికీలు, తలుపులు, మరుగుదొడ్లు మరమ్మత్తులకు, నూతన నిర్మాణాలకు ప్రతిపాదనలు అందజేయాలని ఆదేశించారు. ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్న హాస్టళ్లకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత యజమానులదేనని యజమానుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ శామ్యూల్, ఎస్సి, బిసి సంక్షేమ అధికారులు సునీత, శైలజ, పంచాయతి రాజ్ ఈ ఈ దిలీప్, డీఈఓ రాజేందర్, ఎస్సి జిల్లా సమన్వయ అధికారి భిక్షపతి, విద్యుత్ డి ఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏడు రాష్ట్రాల్లో కొత్త రైల్వే లైన్

న్యూఢిల్లీ, ఆగస్టు 10: తెలుగు రాష్ట్రాలకు కేంద్రం మరో గుడ్ న్యూస్ చెప్పింది. కొత్తగా రైల్వే లైన్ల నిర్మాణానికి ఓకే చెప్పింది మొత్తం పాతిక వేల కోట్ల అంచనాలతో ఏపీ, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, బిహార్‌లో కొత్త రైల్వే లైన్‌లు నిర్మించనున్నారు. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రైల్వే లాన్‌లలో ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి భద్రాచలం మీదుగా పాండురంగాపురం వరకు ఒక కొత్త రైల్వే లైన్ నిర్మించనున్నారు. దీని వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈశాన్య, తూర్పు రాష్ట్రాలతో కనెక్టవిటీ పెరుగుతుందని అంటున్నారు. అంతే కాకుండా ఒడిశా నుంచి బొగ్గు, ఇనుప ఖనిజ సరఫరా కూడా చాలా సులభతరమవుతుందని అంచనా వేస్తున్నారు. మొత్త 4,109 కోట్లతో రెండు వేల కిలోమీటర్లకుపైగా ఈ కొత్త లైన్‌ను నిర్మించనున్నారు. దీంతోపాటు కేంద్రం మరో ఏడు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఆమోదించింది. రూ.24,657 కోట్ల ఖర్చుతో ఏడు రాష్ట్రాల అనుసంధానం మరింత ఈజీ అవుతుంది. 900 కిలోమీటర్లు, 54 స్టేషన్లు,14 జిల్లాలను టచ్ చేస్తూ ఈ లైన్‌లు ఏర్పాటు చేస్తారు. వీటిని ఐదేళ్లలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నారు. గిరిజన ప్రాంతాలను ఇతర ప్రాంతాలతో అనుసంధానించేలా ఈ లైన్‌లు ప్లాన్ చేశామని రైల్వే మంత్రి వైష్ణవ్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల వర్గీకరణపై కూడా కేంద్ర మంత్రివర్గం



కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగం సూచినట్టుగానే ఈ తీర్పును అమలు పరిచేలా చూడాలని భావిస్తోంది. ఎస్సీ, ఎస్టీల్లో వర్గీకరణలో క్రీమీలేయర్‌ను అమలు చేయకూడదని నిర్ణయించినట్టు తెలుస్తోంది. కొందు బీజేపీ ఎంపీలు ఈ వర్గీకరణపై ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు నేతలు చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద గ్రామాల్లో రెండు కోట్ల ఇళ్లు, పట్టణాల్లో కోటి ఇళ్లు నిర్మాణానికి ఓకే చెప్పింది. గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానిటి మూడు లక్షలు, పట్టణాల్లో మూడు లక్షలు ఇవ్వనుంది.

# వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

సిద్దిపేట: ప్రతి ఒక్క విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడంతో పాటు పరిసరాల పరిశుభ్రను ఒక సామాజిక బాధ్యతగా అలవర్చుకొవాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి తెలిపారు శుక్రవారం వర్గల్ మండలం కేంద్ర పరిధిలోని మహత్మ జ్యోతి రావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతులు సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు డిగ్రి కళాశాలలో మైదానంలో స్వచ్ఛ దనం - పచ్చదనంలో భాగంగా ఆఖరు రోజున మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ముందుగా కళాశాల ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు కలెక్టర్కు అపూర్వ స్వాగతం పలికారు. ఆవరణలో గల మెడిసినల్ గార్డెన్ లో ఔషాదాలకు సంబందం గల మొక్కల గుర్చి విద్యార్థులు కలెక్టర్ కు క్షూణ&ఢంగా వివరించినందుకు వారిని అభినందించారు.
మైదానంలో కళశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫారెస్ట్, రెవెన్యూ అందరితో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాదు సంరక్షించాలని సూచించారు.కళాశాల లోపల పిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్ లను పరిశీలించారు.కళాశాలలో నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా పాల్గోని జ్యోతి ప్రచోదన చెసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తన చిన్నప్పుడు స్కూల్ జ్ఞాపకాలను నేమరువేసుకున్నారు. ప్రతి ఒక్కరికి అన్ని సౌకర్యాలు లభించవు నేను నా చిన్నతనంలో రాత్రి వేళల్లో కరెంటు కోతలు బాగా ఉండేవి క్యాండిల్స్, లాంప్లు పెట్టుకుని నైట్ అంతా చదివాను. అప్పుడప్పుడు చాలా కష్టంగా ఉండేది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తెలిపిన విధంగా మనం ఎంచుకున్న మార్గం వెంట జంకు లేకుండా ముందుకు పోదాం అని ఎల్లప్పుడూ తెలుపుతు మా అమ్మ గారు నన్ను ఎంతో ప్రోత్సహించారన్నారు. మనం ఒక మార్గం ఎంచుకుంటే దానిపై డెడికేషన్, డిటర్మినేషన్, హార్డ్ వర్క్ వందకువంద శాతం పెట్టాలి. ఎక్కడా కాంప్రమైజ్ కావద్దు. ఉపాధ్యాయులు ఏదైనా విషయం బోధించినప్పుడు ఆ విషయం క్షుణ్ణంగా అర్థమయ్యే విధంగా రకరకాల డౌట్స్ రావాలి. ప్రతి ఒక్కరూ ఉన్నతమైన లక్షణాలను ఎంచుకుని దానిపై ప్రతిక్షణం కృషి చేసి ఆ లక్షణం చేరుకోవాలని ఆల్ ద బెస్ట్ తెలిపారు.
ఈ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం భాగంగా పారిశుద్ధ్యం సామాజిక బాధ్యత తో పాటు ప్రతి ఒక్కరు మీ పుట్టినరోజున మరియు మిగతా ప్రత్యేక దినాలలో మీ ఇంట్లో, పాఠశాలల్లో, పరిసర ప్రాంతాలలో ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే పచ్చదనంగా రూపాంతరం చెందుతుందని తెలిపారు. అలాగే పరిసరాలన్నింటిని ఎల్లప్పుడూ పరీశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాదులు ప్రబలవు.ఈ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో వివిద శాఖల అధికారులు మరియు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. కానీ ఈ కార్యక్రమం అనేది ఇది ఒక నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు. అనంతరం పాఠశాలలోని పదవ తరగతిలో బాలికలకు ఫిజిక్స్ సంబంధించిన సబ్జెక్టు ను ఎలా నేర్చుకోవాలో కోన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, వర్గల్ మండలం ప్రత్యేక అధికారి కవిత, తాసిల్దార్ బాలరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి, పాఠశాల కళశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వయసులో ఒలింపిక్ పతకం విజేతగా అమన్..

పారిస్ ఒలింపిక్స్‌లో దేశానికి ఆరో పతకాన్ని అందించిన అమన్ సెహ్రావత్.. ఒలింపిక్స్‌లో పతకం సాధించిన దేశంలోని అత్యంత పిన్న వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు. అంతకు ముందు ఈ ఘనత పీవీ సింధు పేరిట ఉంది. పివి సింధు 21 సంవత్సరాల, 1 నెల.. 14 రోజుల వయస్సులో రియో ??ఒలింపిక్స్ 2016లో పతకం సాధించింది. ఇప్పుడు అమన్ 21 సంవత్సరాల 24 రోజుల వయస్సులో పతకం సాధించడం ద్వారా భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ఒలింపిక్ పతక విజేతగా గుర్తింపు పొందాడు. ఈ జాబితాలో సైనా నెహ్వాల్ పేరు మూడో స్థానంలో నిలిచింది. 22 సంవత్సరాల 4 నెలల 18 రోజుల వయస్సులో 2012 లో లండన్‌లో పతకాన్ని గెలుచుకుంది. మను భాకర్ నాలుగు, ఐదు స్థానాల్లో ఉంది. ఈ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించాడు. మను 22 సంవత్సరాల, 5 నెలల.. 10 రోజుల వయస్సులో తన మొదటి పతకాన్ని గెలుచుకుంది. కేవలం రెండు రోజుల తరువాత 22 సంవత్సరాల, 5 నెలల.. 12 రోజుల వయస్సులో పతకాన్ని గెలుచుకుంది. ఈ ఒలింపిక్స్‌లో భారత్ ఇప్పటివరకు ఆరు పతకాలు సాధించింది. ఇందులో మూడు పతకాలు హర్యానాలోని ఝుజ్జర్ జిల్లాకు చెందిన క్రీడాకారుల పేరిట ఉన్నాయి. ఝుజ్జర్‌కు చెందిన అమన్ సెహ్రావత్, మను భాకర్ మూడు పతకాలు ఖాతాలో వేసుకున్నారు.



కాగా.. 21 ఏళ్ల అమన్ సెహ్రావత్ ఒలింపిక్స్ ప్రయాణం అంత సులభం కాదు. అమన్ సెహ్రావత్ తన చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. జాట్ కుటుంబానికి చెందిన అమన్ హర్యానాలోని ఝుజ్జర్ జిల్లాలోని బిరోహార్ నుంచి వచ్చాడు. అతను 11 సంవత్సరాల వయస్సులో తన పేరెంట్స్ దూరమయ్యారు. గతంలో అమన్ పదేళ్ల వయసులో తల్లి గుండెపోటుతో మరణించింది. ఓ సంవత్సరం తర్వాత అతని తండ్రి కూడా చనిపోయాడు.

# జూబ్లీహిల్స్‌లో 600 గజాలు.. క్రికెటర్ సిరాజ్‌కు ఇంటి స్థలం

**జూబ్లీహిల్స్‌లో 600 గజాలు కేటాయించిన ప్రభుత్వం**

**ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం 52.26 ఎకరాలు**



హైదరాబాద్: హైదరాబాదీ క్రికెటర్, టీమిండియా ప్లేయర్ మహ్మద్ సిరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇంటిస్థలం కేటాయించింది.

జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 78లో 600 చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తూ రెవెన్యూ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. భారత ప్లేయర్‌గా ఏడేండ్లుగా సేవలు అందిస్తుండటమేకాక, ఇటీవల ప్రపంచ కప్ గెలిచిన బృందంలో ఉన్న సిరాజ్‌కు ఉచితంగా స్థలాన్ని అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతోపాటు పలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విభాగాలకు స్థలాలను కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం రఘునాథపాలెం, బల్లేపల్లిలో కలిపి 52.26 ఎకరాలను కేటాయించారు.

ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో శ్రీ స్వామినారాయణ అంతర్జాతీయ గురుకుల పాఠశాల ఏర్పాటుకు 13.10 ఎకరాలను కేటాయించారు. ఎకరాకు రూ.11.25 లక్షలను మంజూరు చేశారు. గురుకులాలకు భవనాల నిర్మాణం కోసం నిర్మల్ జిల్లా సారంగపూర్‌లో 6 ఎకరాలు, వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లిలో 11 ఎకరాలను కేటాయించారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం యాదాద్రి భువనగిరి జిల్లా దండు మల్కాపూర్‌లోని 6.23 ఎకరాల స్థలాన్ని, నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో 6.18 ఎకరాలను టీజీఐఐసీకి అప్పగించారు.

ట్రాఫిక్ ట్రెయినింగ్ సెంటర్ నిర్మాణం కోసం కామారెడ్డి జిల్లా క్యాసపల్లిలో 3 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. కేంద్ర హోంశాఖకు చెందిన సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీస్ నిర్మాణం కోసం ప్రభుత్వం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో 800 చదరపు గజాలు, సబ్సిడరీ ఇంటెలిజెన్స్ బ్యూరో ఆఫీస్, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం కోసం నల్గొండ జిల్లా గొల్లగూడలో 10 గుంటల స్థలాన్ని, మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏడున్నర గుంటలను కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు.

# తేలిపోనున్న వినేష్ ఫొగట్ భవితవ్యం

పారిస్ ఒలింపిక్స్ 2024లో అనర్హత వేటుకు గురైన భారత మహిళా రెజ్లర్ వినేష్ ఫొగట్ వ్యవహారం.. అనూహ్య మలుపు తిరిగింది. ఈ ఉదంతం అడ్‌హక్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్‌కు చేరింది.

అనర్హత వేటుపై వాదనలను ఈ న్యాయస్థానం ఆలకించింది.

భారత ఒలింపిక్స్ అసోసియేషన్ తరఫున సీనియర్ అడ్వొకేట్, మాజీ సొలిసిటర్ జనరల్ హరీష్ సాల్వే రంగంలోకి దిగారు. తన వాదనలను వినిపించారు. అంతర్జాతీయ స్థాయి ఆర్బిట్రేషన్లు, హై ప్రొఫైల్ కేసులను వాదించడం, వాటిని తనకు సానుకూలంగా మలచుకోవడంలో ఆరితేరిన అడ్వొకేట్ ఆయన.

వినేష్ ఫొగట్ అనర్హత విషయాన్ని భారత ఒలింపిక్స్ అసోసియేషన్ తీవ్రంగా పరిగణనలోకి తీసుకున్న విషయం తెలిసిందే. అడ్‌హక్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్‌లో వాదించడానికి హరీష్ సాల్వేను బరిలోకి దించింది. ప్రపంచవ్యాప్తంగా చర్చనీయంశమైన కేసు కావడం, దీనికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని వాదించడానికి ముందుకొచ్చారాయన. కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్..ప్రధాన కార్యాలయం స్విట్జర్లాండ్‌లో కొనసాగుతోంది. అంతర్జాతీయ స్థాయిలో క్రీడారంగంలో వివాదాలను పరిష్కరించడానికి 1984లో ఏర్పాటైన కోర్టు ఇది. ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని పారిస్‌లో తాత్కాలికంగా ఈ అడ్‌హక్ కోర్ట్‌ను ఏర్పాటు చేశారు. అక్కడే వినేష్ ఫొగట్ కేసు వాదనలు పూర్తయ్యాయి. తనకు రజత పతకం దక్కేలా ఆదేశాలను జారీ చేయాలంటూ వినేష్ ఫొగట్ అప్పీల్ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ రూపంలో ఆమె విచారణకు హాజరయ్యారు. అడ్వొకేట్ హరీష్ సాల్వే, మరో సీనియర్ న్యాయవాది విదూష్ పత్ సింఘానియాతో కలిసి తన వాదనలను వినిపించారు.



వారి వాదనలతో పాటు వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ రెజ్లింగ్, ఒలింపిక్స్ కమిటీ విధి విధానాలు, నిబంధనల పరిశీలించిన అనంతరం తుది తీర్పు ఇవ్వనుంది అడ్ హక్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్. దీనిపై తుది తీర్పు మనదేశ కాలమానం ప్రకారం ఈ రాత్రి 9:30 గంటలకు వెలువడనుంది. మహిళల 50 కేజీల విభాగంలో ఫైనల్స్ చేరిన వినేష్ ఫొగట్‌పై అనర్హత వేటు పడిన విషయం తెలిసిందే. ఫైనల్స్‌లో అమెరికాకు చెందిన రెజ్లర్ సారా హిండెబ్రాండ్‌ను ఢీ కొట్టాల్సిన ప్రస్తుత పరిస్థితుల్లో ఆమె డిస్ క్వాలిఫై అయ్యారు. 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఆమె అనర్హత వేటుకు గురయ్యారు.

# గోల్డ్ మెడల్ గెలిచిన వివాదాస్పద మహిళా బాక్సర్

పారిస్: జెండర్ వివాదంలో ఇరుక్కున్న అల్జీరియా మహిళా బాక్సర్ ఇమేని ఖాలిఫ్(%×ఝఅవ ఖష్టవశ్రీఱట%).. పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం గెలుచుకున్నది. వెల్టర్‌వెయిట్ క్యాటగిరీ ఫైనల్లో ఆమె చైనా బాక్సర్ యాంగ్ లియూను ఓడించింది.

2022 వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ గెలిచిన ఖాలిఫ్.. ఆ తర్వాత లింగ వివాదాన్ని ఎదుర్కొన్నారు. ఆమెలో వై క్రోమోజోమ్‌లు ఎక్కువగా ఉన్నట్లు కొన్ని రిపోర్టుల ద్వారా తేలింది. పారిస్ ఒలింపిక్స్‌లోనూ ప్రీక్వార్టర్స్ లో ఇటలీ బాక్సర్.. కేవలం 46 సెకన్లలోనే మ్యాచ్ నుంచి వైదొలిగింది. ఫైనల్లో ఏకపక్ష నిర్ణయంతో ఖాలిఫ్ గోల్డ్ మెడల్‌ను సొంతంచేసుకున్నది. బాక్సింగ్ టైటిల్ గెలిచిన అల్జీరియా తొలి మహిళా బాక్సర్‌గా ఆమెకు గుర్తింపు ఉన్నది. 2012లో జరిగిన లండన్ ఒలింపిక్స్ నుంచి మహిళల బాక్సింగ్ ఈవెంట్‌ను మొదలుపెట్టారు. ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం గెలవాన్న సంకల్పం ఉండేదని, 8 ఏళ్ల తన కల ఫలించినట్లు ఆమె పేర్కొన్నది. 2023 వరల్డ్ చాంపియన్‌షిప్ సమయంలో జెండర్ పరీక్ష ద్వారా ఇమేని ఖాలిఫ్‌ను అనర్హురాలిగా ప్రకటించారు. కానీ పారిస్ ఒలింపిక్స్ కోసం మాత్రం.. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ.. 2016, 2021 నాటి ఒలింపిక్స్ రూల్స్‌ను అమలు చేసింది. దీంతో బాక్సర్ ఖాలిఫ్‌కు పారిస్‌లో ఆడేందుకు అవకాశం దక్కింది. ఫైనల్ కోసం ఎరుపు రంగు దుస్తుల్లో రింగ్‌లోకి రాగానే.. స్టేడియంలో ఇమేనీ ఇమేనీ అంటూ అరుపులు మారుమోగాయి. ఆ వాతావరణంలో చైనా బాక్సర్ యాంగ్ ఒంటరి అయిపోయారు. తొలి రౌండ్‌లోనే ప్రత్యర్థికి లెఫ్ట్, రైట్ హుక్ ఇచ్చింది ఖాలిఫ్. పూర్తి కంట్రోల్ తీసుకున్న అల్జీరియా బాక్సర్ .. ఈజీగా చైనీస్ అమ్మాయిని ఓడించి స్వర్ణ పతకాన్ని చేజిక్కించుకున్నది.

# అలాగైతే.. బుమ్రా నా స్మాష్‌ను అడ్డుకోవడమూ కష్టమే: సైనా నెహ్వాల్







ఇతర క్రీడలను క్రికెట్‌తో పోలుస్తూ స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట కొత్త చర్చకు దారితీశాయి. క్రికెట్ కంటే బ్యాడ్మింటన్, టెన్నిస్, బాస్కెట్ బాల్ శారీరకంగా కష్టంగా ఉంటాయని సైనా వ్యాఖ్యానించింది.

ఆమె వ్యాఖ్యలపై యువ క్రికెటర్ రఘువంశీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశాడు. అయితే, కాసేపటికే ఆ పోస్టును డిలీట్ చేయడం గమనార్హం. అప్పటికే నెట్టింట అది వైరల్‌గా మారింది. దీంతో రఘువంశి కామెంట్లను ఉద్దేశించి మరోసారి సైనా కీలక వ్యాఖ్యలు చేసింది.

''బుమ్రా 150 కి.మీ. వేగంతో బౌలింగ్ వేస్తే ఆమె (సైనా) తట్టుకోగలదో, లేదో చూడాలి'' అని రఘువంశీ డిలీట్ చేసిన పోస్టుపై సైనా స్పందించింది.

''నువ్వు విరాట్ ఎలా అవుతావు? లేకపోతే రోహిత్‌లా అవ్వగలవా? చాలామంది క్రికెటర్లు వారిలా కావాలని అనుకుంటారు. కానీ, అందరూ కావడం చాలా కష్టం. కొందరు మాత్రమే ఆ స్థాయికి చేరుకోగలరు. అదంతా నైపుణ్యంపై ఆధారపడిన గేమ్. ఇక బౌలర్ల సంగతంటావా? వారి కష్టం గురించి నేను అర్థం చేసుకోగలను. అసలు నేను ఎందుకు బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కొంటాను? ఒకవేళ నేను ఎనిమిదేళ్ల నుంచి ఆడుతూ ఉంటే బుమ్రా పేస్‌కు సమాధానం చెప్పి ఉండేదాన్నేమో.

ఒకవేళ బుమ్రా బ్యాడ్మింటన్ ఆడితే.. నేను కొట్టే స్మాష్‌లను అడ్డుకోవడం కష్టమని నేనంటా. కాబట్టి, మన దేశం కోసం ఆడేటప్పుడు ఇలాంటి విషయాల గురించి ఫైట్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ప్రతి క్రీడ అత్యుత్తమమేనని చెప్పదల్చుకున్నా. ఇతర క్రీడాకారులకు విలువ ఇవ్వాలనేది నా అభిప్రాయం. అలా జరగకపోతే.. ఇంకెక్కడ క్రీడా సంప్రదాయం వర్ధిల్లుతుంది. క్రికెట్, బాలీవుడ్‌పైన మాత్రమే మన దృష్టి ఉంటుందా'' అని సైనా వ్యాఖ్యానించింది.

# భారత్ చేరుకున్న పురుషుల హాకీ టీమ్.. ఢిల్లీలో ఘన స్వాగతం



పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం కొల్లగొట్టిన భారత పురుషుల హాకీ జట్టు సగర్వంగా స్వదేశానికి చేరుకుంది.


ఇవాళ ఉదయం ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో జట్టు సభ్యులు ల్యాండ్ అయ్యారు. వారికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. టీమ్‌లోని ప్రతి ఆటగాడికీ పూల దండ వేసి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంస్యంతో భారత గడ్డపై కాలుమోపిన హాకీ టీమ్.. డ్యాన్సులు చేస్తూ సందడి చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. విశ్వ క్రీడల్లో భారత పురుషుల హాకీ జట్టు అద్వితీయ విజయంతో కాంస్యం (%దీతీశీఎఓవ వీవఝశ్రీ%) కొల్లగొట్టింది. పసిడి వేటలో తడబడిన టీమిండియా కంచు పోరులో మాత్రం జూలు విదిల్చింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ డబుల్ గోల్‌తో స్పెయిన్‌ను ఓడించి చరిత్ర సృష్టించింది. పారిస్ ఒలింపిక్స్‌లో దేశానికి నాలుగో మెడల్ అందించడంతో పాటు 52 ఏండ్ల తర్వాత ఒలింపిక్స్‌లో వరుసగా రెండోసారి కంచు మోత మోగించింది. ఒకానొక సమయంలో ప్రపంచ హాకీలో తిరుగులేని శక్తిగా ఎదిగిన భారత్ ఒలింపిక్స్‌లో అదరగొట్టింది. ధ్యాన్ చంద్(%ఎష్ట్రఝఅ జష్ట్రఝఅ%) హయాంలో జైత్రయాత్ర కొనసాగిస్తూ పసిడి పతకాలను కొల్లగొట్టింది. 1968లో మెక్సికోలో జరిగిన ఒలింపిక్స్‌లో, ఆ తర్వాత 1972లో మ్యూనిచ్ (జర్మనీ) ఆతిథ్యమిచ్చిన విశ్వ క్రీడల్లో భారత్ కాంస్యంతో సరిపెట్టుకుంది. ఇప్పుడు మళ్లీ 52 ఏండ్లకు వరుసగా రెండు కాంస్యాలతో భారత్ చరిత్ర సృష్టించింది. మొత్తంగా విశ్వ క్రీడల హాకీలో భారత జట్టు పతకాల సంఖ్యను 13కు చేర్చింది. దాంతో, యావత్ దేశం హాకీ యోధుల చిరస్మరణీయ విజయాన్నిసంబురంగా కీర్తిస్తోంది.

# ఒలింపిక్ పతకం.. వారానికే రంగు పోయింది: అథ్లెట్ సంచలన పోస్ట్

పారిస్ ఒలింపిక్స్ లో తాము బస చేసే క్రీడా గ్రామంలో వసతులు సరిగా లేవంటూ ఇప్పటికే చాలామంది అథ్లెట్లు అసంతృప్తి వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే.

తాజాగా ఒలింపిక్ పతకంపై ఓ అథ్లెట్ పెట్టిన పోస్ట్ మరో వివాదానికి తెర లేపింది. పారిస్‌లో కాంస్యం సాధించిన అమెరికా స్కేటర్ నిజా హ్యూస్టన్.. వారానికే దాని రంగు పోయిందంటూ సంచలన ఆరోపణలు చేశాడు. ఈ మేరకు పతకం తాజా ఫొటోను షేర్ చేస్తూ నాణ్యత గురించి ప్రశ్నించాడు.

''ఈ ఒలింపిక్ పతకాలు కొత్తగా ఉన్నప్పుడు చాలా అద్భుతంగా కన్పించాయి. కానీ దాన్ని నేను వేసుకున్నాక చెమట తగిలి కొంత రంగు మారిపోయింది. అనుకున్నంత నాణ్యతగా లేవు. కాస్త గరుకుగా మారిపోయింది. ముందువైపు రూపు మారింది. ఈ పతకాల నాణ్యతను మరింత పెంచితే బాగుంటుంది. ఈ పతకాన్ని చూస్తుంటే ఏదో



యుద్ధానికి వెళ్లి వచ్చినట్లుగా అనిపిస్తోంది'' అని హ్యూస్టన్ పేర్కొన్నాడు. రంగు మారిన పతకం ఫొటోను షేర్ చేశాడు. గతవారం జరిగిన స్ట్రీట్ స్కేట్‌బోర్డింగ్‌లో ఈ స్కేటర్ కాంస్య పతకం నెగ్గాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**